




# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

నిరుద్యోగ యువతకు అలెర్ట్..


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | మంగళవారం 26 నవంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 299/ పేజీలు : 8 / వెల : రూ.5/-




## నన్ను కొట్టించిన పెద్దలెవరో త్వరలో తెలుస్తుంది

**రఘురామకృష్ణరాజు**

వైకాపా అధినేత జగన్.. వచ్చే

అసెంబ్లీ సమావేశాలకైనా

హాజరై ఓ ఎమ్మెల్యేగా ప్రజా

సమస్యలు ప్రస్తావించాలి

సీఐడీ కస్టడీలో తనను కొట్టించిన పెద్దలెవరో త్వరలోనే బయటకు వస్తుందని ఏపీ ఉపసభాపతి రఘురామకృష్ణరాజు అన్నారు.

..2వ పేజీలో

## తరుముకొస్తున్న.... పెను తుఫాను..!!

- 3 రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు..ఏపీని వానలు ఇప్పట్లో వదిలేలా లేవు..
- చలికాలం ప్రారంభమైనా వానల జోరు తగ్గడం లేదు
- ఇది ఆదివారం రాత్రికి తీవ్ర అల్పపీడనంగా మారింది
- ఇది పశ్చిమ నుంచి వాయవ్య దిశగా కదులుతుంది
- అతిభారీ వర్షాలు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయి
- వాతావరణ కేంద్రం రైతులు, జన సామాన్యాన్ని అప్రమత్తం చేసింది
- దక్షిణ కోస్తా తీరప్రాంతంలో బలమైన గాలులు వీస్తున్నాయి
- తీరం వెంబడి గంటకు 35 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి
- ఈ నెల 29వ తేదీ వరకూ మత్స్యకారులు వేటకు వెళ్లరాదని విశాఖ తుపాను హెచ్చరికలు
- మునుపెన్నడూ లేనివిధంగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి
- రానున్న రోజుల్లో చలి మరింత పెరిగే అవకాశం ఉంది..
- అటు తెలంగానలోనూ చలి రోజురోజుకీ పెరిగిపోతుంది

2 లో

రాష్ట్ర వ్యాప్తంగా 3 రోజుల పాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం హెచ్చరించింది. బంగాళాఖాతంలోని అల్పపీడనం నేడు వాయుగుండంగా మారనుంది. దీని ప్రభావంతో బుధవారం వరకు ఆయా ప్రాంతాల్లో భారీ వర్షాలు పడనున్నట్లు వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది..



**విశాఖపట్నం :** ఏపీని వానలు ఇప్పట్లో వదిలేలా లేవు. చలికాలం ప్రారంభమైనా వానల జోరు తగ్గడం లేదు. దక్షిణ అండమాన్ సముద్రంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడిన సంగతి తెలిసిందే. దీని ప్రభావంతో ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రస్తుతం స్థిరంగా కొనసాగుతోంది. ఇది ఆదివారం రాత్రికి తీవ్ర అల్పపీడనంగా మారింది. ఇది పశ్చిమ నుంచి వాయవ్య దిశగా కదులుతుంది. క్రమంగా బలపడుతూ దక్షిణ బంగాళాఖాతంలో వాయుగుండంగా మారనున్నట్లు విశాఖ వాతావరణ కేంద్రం పేర్కొంది. దీని ప్రభావంతో తుపాను సంభవించే అవకాశం ఉన్నట్లు హెచ్చరికలు జారీ చేసింది. వాయుగుండం ప్రభావంతో బుధవారం నుంచి శనివారం వరకు కోస్తా జిల్లాల్లో ఆయా ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలుతేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని కురిసే అవకాశం ఉంది. ఈ క్రమంలో వాతావరణ కేంద్రం రైతులు, జన సామాన్యాన్ని అప్రమత్తం చేసింది. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అనంతరం ఇది వాయవ్య దిశగా కదులుతూ బుధవారం (నవంబర్ 27) సాయంత్రానికి తమిళనాడు నుంచి శ్రీలంక తీరాలు వైపు వెళ్లనుంది. అక్కడ శ్రీలంక సమీపంలో తీరం దాటే సూచనలు ఉన్నాయని వాతావరణ కేంద్రం వెల్లడించారు. ఇక వాయుగుండం ప్రభావంతో దక్షిణ



## ప్రధాని మోదీ విశాఖ పర్యటన రద్దు

**ఏపీలో తుపాను హెచ్చరికల నేపథ్యంలో**


**ఈ నెల 29న జరగాల్సిన మోదీ పర్యటనను రద్దు**

దిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ విశాఖ పర్యటన రద్దయింది. ఏపీలో తుపాను హెచ్చరికల నేపథ్యంలో ఈ నెల 29న జరగాల్సిన ఆయన పర్యటనను రద్దు చేస్తూ పీఎంవో నిర్ణయించింది. మోదీ పర్యటన నేపథ్యంలో విశాఖలోని ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వ హించేందుకు ఏర్పాట్లు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగా అనకాపల్లి పూడిమడకలోని ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్ శంకుస్థాపనతో పాటు కొన్ని రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారులను జాతికి అంకితం చేయాల్సి ఉంది. కానీ, తుపాను ప్రభావం నేపథ్యంలో ఆయన పర్యటన రద్దయినట్లు ప్రధాని కార్యాలయం వెల్లడించింది.

## వంద శాతం సోలార్ విద్యుత్ సరఫరా.. పైలట్ ప్రాజెక్టుగా కుప్పం ఎంపిక

- పీఎం సూర్య ఘర్, ప్రభుత్వ కార్యాలయాల్లో
- సోలార్ విద్యుత్ పరికరాల ఏర్పాటుపై సమీక్ష
- ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారి గృహాలకు
- సోలార్ విద్యుత్ సౌకర్యం ఏర్పాటుపై సమీక్ష
- అధికారులకు పలు సూచనలు చేసిన సీఎం
- కుసుమ్ పథకం, సోలార్ విలేజ్
- అంశాలపైనా సీఎం చర్చలు
- 100 శాతం సోలార్ విద్యుత్ సరఫరాకు కుప్పం
- నియోజకవర్గాన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రభుత్వం ఎంపిక
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**అమరావతి:** విద్యుత్ శాఖపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించే విషయంలో చేపట్టిన కార్యక్రమంపై సీఎం చంద్రబాబు అధికారులతో చర్చించారు. పీఎం సూర్య ఘర్, ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ పరికరాల ఏర్పాటుపై సమీక్షించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారి గృహాలకు సోలార్ విద్యుత్ సౌకర్యం ఏర్పాటుపై సమీక్ష నిర్వహించిన సీఎం.. అధికారులకు పలు సూచనలు చేశారు. కుసుమ్ పథకం, సోలార్ విలేజ్ అంశాల పైనా సీఎం చర్చించారు. 100 శాతం సోలార్ విద్యుత్ సరఫరాకు కుప్పం నియోజకవర్గాన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రభుత్వం ఎంపిక చేసింది.

## గ్రూప్ 4 అభ్యర్థులకు రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్..!!

- గ్రూప్ 4 ఉద్యోగాలకు ఎంపికైన వారికి నియామక
- లెటర్లు ఇచ్చేందుకు రేవంత్ సర్కార్ ఏర్పాట్లు చేస్తుంది
- ప్రజా పాలన ఉత్సవాల్లో భాగంగా వీటిని అందజేయాలి
- రేవంత్ సర్కార్ ప్రజాపాలన విజయోత్సవాకు పిలుపునిచ్చింది
- డిసెంబరు 1 నుంచి 9 వరకు
- రాష్ట్రమంతటా ఈ విజయోత్సవాలు
- గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉత్సవ
- వాతావరణం ఉట్టిపడేలా ఏర్పాట్లు
- నవంబర్ 30న మహబూబ్‌నగర్‌లో రైతు సదస్సు
- ఏర్పాటు చేయాలి
- అంతకంటే ముందు 28, 29 తేదీల్లో రైతులకు
- అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ ప్రాంతమంతా తెలంగాణ
- వైభవం వెల్లివిరిసేలా ఉత్సవాలను నిర్వహించాలి
- మేధావులను, విద్యావంతులను, వివిధ రంగాల్లో ప్రతిభ
- సాధించిన వారందరినీ ఆహ్వానించాలి
- ఉత్సవాల నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్‌కు ఇబ్బంది
- లేకుండా తగిన చర్యలు చేపట్టాలి



2

తెలంగాణలో ఇటీవల గ్రూప్ 4 తుది ఫలితాలు విడుదలైన సంగతి తెలిసిందే. గ్రూప్ 4 ఉద్యోగాలకు ఎంపికైన వారికి నియామక లెటర్లు ఇచ్చేందుకు రేవంత్ సర్కార్ ఏర్పాట్లు చేస్తుంది. ప్రజా పాలన ఉత్సవాల్లో భాగంగా వీటిని అందజేయాలని సీఎం రేవంత్ నిర్ణయించారు..

## తొలి టెస్టులో ఆస్ట్రేలియాపై భారత్ విజయం..

**నమోదైన రికార్డులివే..**

పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఆసీస్‌పై భారత్ 295 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో పలు రికార్డులు నమోదయ్యాయి.

2 లో






## తిరుమల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్..!

**విజన్ డాక్యుమెంటుతో మరింత ఆధ్యాత్మిక శోభ**

ఆధ్యాత్మిక క్షేత్రం మోడల్ టౌన్ గా మారబోతోంది. విజన్ డాక్యుమెంట్ తో ధార్మిక క్షేత్రం ఇకపై ప్రణాళిక బద్ధంగా రూపుదిద్దు కోబోతోంది. ఈ మేరకు తిరుమలలో మాస్టర్ ప్లాన్ అమలు కాబోతోంది. సీఎం ఆదేశంతో తిరుమల క్షేత్రం మరింత ఆధ్యాత్మికత ఉట్టి పడేలా దర్శనమివ్వబోతోంది.

..2వ పేజీలో

## అదానీ రూ.100 కోట్ల విరాళాన్ని... తిరస్కరిస్తున్నాం

**సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన**

**ఆ గ్రూప్‌పై విమర్శల దృష్ట్యా అదానీ ఫౌండేషన్ నుంచి విరాళాన్ని తీసుకోవడం లేదు**

- అనవసర వివాదాల్లోకి ప్రభుత్వాన్ని లాగొద్దు..
- నిబంధనల మేరకే టెండర్లు పిలిచి ప్రాజెక్టులు ఇస్తున్నాం
- దేశంలో ఏ సంస్థలకైనా చట్టబద్ధంగా వ్యాపారం చేసుకొనే హక్కు ఉంటుంది
- అవసరమైతే ఢిల్లీకి ఎన్నిసార్లైనా వెళ్తాం..
- నేటి ఢిల్లీ పర్యటనకు రాజకీయాలతో సంబంధంలేదు
- పార్లమెంటు సమావేశాలపై ఎంపీలతో మంగళవారం చర్చిస్తాం
- అందుబాటులో ఉన్న కేంద్ర మంత్రులను రేపు కలిసి రాష్ట్ర సమస్యల్ని వివరిస్తాం
- 28 సార్లు ఢిల్లీ వెళ్లానని కొందరు విమర్శిస్తున్నారు
- నేను వారిలా పైరవీలు చేయడానికో.. బెయిల్ కోసం ఢిల్లీకి వెళ్లలేదు
- కేంద్రం నుంచి మనకు రావాల్సినవి రాబట్టుకోవాలి
- జైలుకెళ్లాలని కేటీఆర్ తహతహలాడుతున్నారు..
- బీఆర్ఎస్ సర్కారు అదానీకి గతంలో ఎన్నో ప్రాజెక్టులు ఇచ్చింది
- కేసీఆర్ కుటుంబంలో సీఎం సీటు కోసం పోటీ ఎక్కువగా ఉంది

2 లో



అదానీ వ్యవహారంలో గత కొన్ని రోజులుగా దుమారం కొనసాగుతోన్న వేళ తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది.

హైదరాబాద్: అదానీ గ్రూప్‌పై లంచాల విమర్శల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి ఇటీవల అదానీ గ్రూప్ ప్రకటించిన రూ.100 కోట్ల విరాళాన్ని స్వీకరించరాదని నిర్ణయించింది. ఈ విషయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. ఆ గ్రూప్‌పై విమర్శల దృష్ట్యా అదానీ

## అర్ధరాత్రి జగన్ అనుమతుల వెనుక దర్యాప్తు జరగాలి

**సీఎం చంద్రబాబుకు షర్మిల లేఖ**

- అదానీతో మాజీ సీఎం జగన్ చేసుకున్న విద్యుత్
- కొనుగోళ్ల ఒప్పందాలను రద్దు చేయాలి
- అదానీతో ఒప్పందం రాష్ట్రానికి పెను భారం
- అక్రమ డీల్ కారణంగా పాతికేళ్లపాటు ప్రజలపై
- రూ.లక్షన్నర కోట్ల భారం పడుతుంది
- ఒప్పందాలను రద్దు చేసి, ఆ కంపెనీని వెంటనే బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలి
- ఒప్పందాలపై సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి
- గంగవరం పోర్టును అదానీకి అప్పగించడంపైనా విచారణ జరగాలి
- ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్

**అమరావతి:** అదానీతో మాజీ సీఎం జగన్ చేసుకున్న విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాలను రద్దు చేయాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు ఆమె లేఖ రాశారు. “అదానీతో ఒప్పందం రాష్ట్రానికి పెను భారం. అక్రమ డీల్ కారణంగా పాతికేళ్లపాటు ప్రజలపై రూ.లక్షన్నర కోట్ల భారం పడుతుంది. అర్ధరాత్రి అనుమతుల వెనుక దర్యాప్తు జరగాలి. ఒప్పందాలను రద్దు చేసి, ఆ కంపెనీని వెంటనే బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలి.




ఒప్పందాలపై సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి. గంగవరం పోర్టును అదానీకి అప్పగించడంపైనా విచారణ జరగాలి” అని లేఖలో షర్మిల పేర్కొన్నారు.

# అదానీ రూ.100 కోట్ల విరాళాన్ని తిరస్కరిస్తున్నాం

**(మొదటిపేజి తరువాయి)** ఫౌండేషన్ నుంచి విరాళాన్ని తీసుకోవడం లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆ అదానీ గ్రూపునకు లేఖ పంపినట్లు సీఎం వెల్లడించారు.

**అనవసర వివాదాల్లోకి ప్రభుత్వాన్ని లాగొద్దు..** "అదానీ విషయంలో కొన్ని రోజులుగా దేశ వ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయి. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం నిధులు స్వీకరించిందని కొందరు విమర్శలు చేస్తున్నారు. రాజ్యాంగ బద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు అనుమతిస్తాం. నిబంధనల మేరకే టెండర్లు పిలిచి ప్రాజెక్టులు ఇస్తున్నాం. దేశంలో ఏ సంస్థలకైనా చట్టబద్ధంగా వ్యాపారం చేసుకొనే హక్కు ఉంటుంది. అంబానీ, అదానీ, టాటా.. ఎవరికైనా తెలంగాణలో వ్యాపారం చేసుకొనే హక్కు ఉంది. గొప్ప సంకల్పంతో లక్షలాది మంది నిరుద్యోగులకు సాంకేతిక నైపుణ్యం నేర్పించే లక్ష్యంతో స్కిల్స్ యూనివర్సిటీని ప్రారంభించాం. గొప్ప సదుద్దేశంతో ప్రారంభించిన ఈ వర్సిటీ వివాదాలకు లోను కావడం మంత్రివర్గ సహచరులకు, నాకు, ప్రభుత్వానికి ఇష్టంలేదు. అదానీ గ్రూప్ స్కిల్స్ వర్సిటీకి ఇచ్చిన విరాళాన్ని సీఎం, మంత్రులకు ఇచ్చినట్లు కొందరు ప్రచారం చేస్తున్నారు. సీఎస్ఆర్ కింద స్కిల్స్ వర్సిటీకి అదానీ గ్రూప్ ప్రకటించిన రూ.100 కోట్లు బదిలీ చేయొద్దని కోరుతూ ఆ గ్రూప్‌నకు లేఖ పంపాం. అనవసర వివాదాల్లోకి రాష్ట్ర



ప్రభుత్వాన్ని లాగొద్దు. తెలంగాణ ప్రభుత్వ ఖాతాల్లోకి ఎవరి నుంచీ డబ్బులు రాలేదు" అని సీఎం అన్నారు.

**అవసరమైతే ఢిల్లీకి ఎన్నిసార్లైనా వెళ్తాం..** "నేటి ఢిల్లీ పర్యటనకు రాజకీయాలతో సంబంధంలేదు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కుమార్తె వివాహం కోసమే ఢిల్లీకి వెళ్తున్నాం. పార్లమెంటు సమావేశాలపై ఎంపీలతో మంగళవారం చర్చిస్తాం. అందుబాటులో ఉన్న కేంద్ర మంత్రులను రేపు కలిసి రాష్ట్ర సమస్యల్ని వివరిస్తాం. 28 సార్లు ఢిల్లీ వెళ్లానని కొందరు విమర్శిస్తున్నారు. నేను వారిలా పైరవీలు చేయడానికో.. బెయిల్ కోసం ఢిల్లీకి వెళ్లలేదు. కేంద్రం నుంచి మనకు రావాల్సినవి రాబట్టుకోవాలి. అవసరమైతే ఢిల్లీకి ఎన్నిసార్లయినా వెళ్తాం" అన్నారు.

**జైలుకెళ్లాలని కేటీఆర్ తహతహలాడుతున్నారు..** "బీఆర్ఎస్ సర్కారు అదానీకి గతంలో ఎన్నో ప్రాజెక్టులు ఇచ్చింది. అదానీతో బీఆర్ఎస్ సర్కారు అంటకాగింది. అదానీ వద్ద వాళు కమీషన్లు తిన్నారు. కేటీఆర్ జైలుకు వెళ్లాలని తహతహలాడుతున్నారు. జైలుకెళ్తే సీఎం అవ్వొచ్చని అనుకొంటున్నారు. కేసీఆర్ కుటుంబం నుంచి ఇప్పటికే కవిత జైలుకు వెళ్లారు. జైలుకెళ్లినవారు సీఎం అయ్యేదుంటే ముందు కవిత అవుతారు. కేసీఆర్ కుటుంబంలో సీఎం సీటు కోసం పోటీ ఎక్కువగా ఉంది" అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# తరుముకొస్తున్న పెను తుఫాను..!!

**(మొదటిపేజి తరువాయి)** కోస్తా జిల్లాల్లో సోమవారం నుంచి వర్షాలు కురవనున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెల్పింది. వాయు గుండం ప్రభావంతో నవంబర్ 27నుంచి నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కరిసే ఛాన్స్ ఉన్నట్లు సూచించింది. అటు రాయలసీమ జిల్లాలో చెదురుమదురు వర్షాలు పడే సూచనలున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ కోస్తా తీరప్రాంతంలో బలమైన గాలులు వీస్తున్నాయని, వీటి ప్రభావంతో సముద్రం అల్లకల్లోలంగా మారినట్లు పేర్కొంది. తీరం వెంబడి గంటకు 35 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. గరిష్టంగా 65 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని స్పష్టం చేసింది. అందువల్ల మంగళవారం నుంచి సముద్రం అలజడిగా ఉంటుందని, ఈ నెల 29వ తేదీ వరకూ మత్స్యకారులు ఎవ్వరూ వేటకు వెళ్లరాదని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం అధికారులు సూచించారు. ఇదిలా ఉంటే మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా చలిగాలులు విజృభిస్తున్నాయి. ఇప్పటికే ఉదయం పూట చలి తీవ్రత అధికంగా ఉంటుంది. మునుపెన్నడూ లేనివిధంగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రానున్న రోజుల్లో చలి మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం హెచ్చరించింది. అటు తెలంగానలోనూ చలి రోజురోజుకీ పెరిగిపోతుంది.

# నన్ను కొట్టించిన పెద్దలెవరో త్వరలో తెలుస్తుంది

**రఘురామకృష్ణరాజు**

**వైకాపా అధినేత జగన్.. వచ్చే అసెంబ్లీ సమావేశాలకైనా**

**హాజరై ఓ ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలు ప్రస్తావించాలి**



**సీఐడీ కస్టడీలో తనను కొట్టించిన పెద్దలెవరో త్వరలోనే బయటకు వస్తుందని ఏపీ ఉపసభాపతి రఘురామకృష్ణరాజు అన్నారు.**

**దిల్లీ:** సీఐడీ కస్టడీలో తనను కొట్టించిన పెద్దలెవరో త్వరలోనే బయటకు వస్తుందని ఏపీ ఉపసభాపతి రఘురామ కృష్ణరాజు అన్నారు. సీఐడీ విశ్రాంత అదనపు ఎస్పీ ఆర్.విజయ్‌పాల్‌పై కేసు కొట్టేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించడాన్ని రఘురామ స్వాగతించారు. వైకాపా అధినేత జగన్.. వచ్చే అసెంబ్లీ సమావేశాలకైనా హాజరై ఓ ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలు ప్రస్తావించాలని రఘురామ సూచించారు.

## గ్రూప్ 4 అభ్యర్థులకు రేవంత్ సర్కార్

# గుడ్‌న్యూస్..!!



**గ్రూప్ 4 ఉద్యోగాలకు ఎంపికైన వారికి నియామక**
**లెటర్లు ఇచ్చేందుకు రేవంత్ సర్కార్ ఏర్పాట్లు చేస్తుంది**

**ప్రజా పాలన ఉత్సవాల్లో భాగంగా వీటిని అందజేయాలి**

**రేవంత్ సర్కార్ ప్రజాపాలన విజయోత్సవాకు పిలుపునిచ్చింది**

**డిసెంబరు 1 నుంచి 9 వరకు రాష్ట్రమంతటా ఈ విజయోత్సవాలు**

**గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉత్సవ వాతావరణం ఉట్టిపడేలా ఏర్పాట్లు**

**నవంబర్ 30న మహబూబ్‌నగర్‌లో రైతు సదస్సు ఏర్పాటు చేయాలి**

**అంతకంటే ముందు 28, 29 తేదీల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి**

**ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ ప్రాంతమంతా తెలంగాణ వైభవం వెల్లివిరిసేలా ఉత్సవాలను నిర్వహించాలి**

**మేధావులను, విద్యావంతులను, వివిధ రంగాల్లో ప్రతిభ సాధించిన వారందరినీ ఆహ్వానించాలి**

**ఉత్సవాల నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా తగిన చర్యలు చేపట్టాలి**

హైదరాబాద్ : రేవంత్ సర్కార్ ప్రజాపాలన విజయోత్సవాకు పిలుపునిచ్చింది. డిసెంబరు 1 నుంచి 9 వరకు రాష్ట్రమంతటా ఈ విజయోత్సవాలు జరగనున్నాయి. అన్ని పాఠశాలలు, హాస్టళ్లు, కాలేజీల్లో వీటిని జరిపేందుకు కార్యచరణ రూపొందిస్తున్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉత్సవ వాతావరణం ఉట్టిపడేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల విడుదలైన టీజీపీఎస్సీ గ్రూప్ 4 తుది ఫలితాల్లో ఉద్యోగాలు సంపాదించిన వారికి సీఎం రేవంత్ తీపి కబురు చెప్పారు. విజయోత్సవాల్లో భాగంగా డిసెంబరు 4న పెద్దపల్లి జిల్లాల్లో నిరుద్యోగ యువతతో విజయోత్సవ సభ జరపనున్నారు. అదే వేదికగా గ్రూప్ 4తో పాటు, వివిధ నియామకాల ద్వారా ఎంపికైన దాదాపు 9 వేల మంది యువతకు ఉద్యోగ నియామక పత్రాలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. సచివాలయంలో శనివారం సాయంత్రం 'ప్రజాపాలన–విజయోత్సవాల నిర్వహణ, ఏర్పాట్లు'పై అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులు, ఉన్నతాధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. వరంగల్‌లో నవంబర్ 19న మహిళా శక్తి సంఘాలతో ఏర్పాటు చేసిన సభ విజయవంతమైందన్నారు. నవంబర్ 30న మహబూబ్‌నగర్‌లో రైతు సదస్సు ఏర్పాటు చేయాలన్నారు. అంతకంటే ముందు 28, 29 తేదీల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. డిసెంబరు 1 నుంచి శాఖల వారీగా నిర్దేశించిన కార్యక్రమాలు చేపట్టాలని, పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలన్నీ వారం రోజుల్లో జరిగేలా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. తమ శాఖల వారీగా రోజుకో మంత్రి తొలి ఏడాదిలో చేపట్టిన కార్యక్రమాల జాబితాతోపాటు భవిష్యత్ ప్రణాళికను మీడియా ద్వారా ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని వివరించాలి. డిసెంబరు 7, 8, 9 తేదీల్లో రాష్ట్రమంతటా తార స్థాయిలో ఉత్సవాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ ప్రాంతమంతా తెలంగాణ వైభవం వెల్లివిరిసేలా ఉత్సవాలను నిర్వహించాలని అన్నారు. డిసెంబరు 9న సచివాలయం ముఖద్వారం ఎదుట 'తెలంగాణ తల్లి' విగ్రహాన్ని ఆవిష్కరణ. అదే రోజు సాయంత్రం జరిగే ఈ వేడుకలకు తెలంగాణ ఉద్యమకారులను, మేధావులను, విద్యావంతులను, వివిధ రంగాల్లో ప్రతిభ సాధించిన వారందరినీ ఆహ్వానించాలని సూచించారు. ఉత్సవాల నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా తగిన చర్యలు చేపట్టాలని అని సీఎం రేవంత్ ఆయా శాఖల మంత్రులను, అధికారులను ఆదేశించారు.

# తిరుమల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్..!

## విజన్ డాక్యుమెంటుతో మరింత ఆధ్యాత్మిక శోభ

**ఆధ్యాత్మిక క్షేత్రం మోడల్ టౌన్ గా మారబోతోంది. విజన్ డాక్యుమెంట్ తో ధార్మిక క్షేత్రం ఇకపై ప్రణాళిక బద్దంగా రూపుదిద్దు కోబోతోంది. ఈ మేరకు తిరుమలలో మాస్టర్ ప్లాన్ అమలు కాబోతోంది. సీఎం ఆదేశంతో తిరుమల క్షేత్రం మరింత ఆధ్యాత్మికత ఉట్టి పడేలా దర్శనమివ్వబోతోంది.**

తిరుమల ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హిందూ ధార్మిక క్షేత్రం. ఇప్పుడు పక్కా ప్రణాళికతో విజన్ డాక్యుమెంట్ సిద్ధం కాబోతోంది. ఆధ్యాత్మికత మరింత ఉట్టిపడే అజెండాతో మాస్టర్ ప్లాన్ అమలు కానుంది. 2019లో తిరుమల అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ రూపొందించినా అది జరగకపోగా తిరుమల అభివృద్ధికి ఇప్పుడు మాస్టర్ ప్లాన్ ను అమలు అవసరం ఉందని చెబుతోంది కూటమి ప్రభుత్వం. 2019లో రూపొందించిన మాస్టర్ ప్లాన్ గురించి ఎవరికి తెలియని పరిస్థితి ఉందని చెబుతున్న టీటీడీ ప్లాన్ ప్రకారం తిరుమల అభివృద్ధి జరగలేదని చెబుతోంది. దీంతో చారిత్రాత్మక నేపథ్యం, ఆధ్యాత్మిక వైభవం ఉట్టిపడేలా నిర్మాణాలు జరగడం లేదంటున్న టీటీడీ.. ఇక నుంచి తిరుమలలో కట్టిన నిర్మాణాలకు సొంత పేర్లు ఉండకూడదని తీర్మానించింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలన్న ఉద్దేశంతోనే మాస్టర్ ప్లాన్ రూపొందిస్తామంటోంది టీటీడీ. తిరుమలలో మల్టిలెవల్, స్మార్ట్ పార్కింగ్, ఫుట్ పాత్ లు నిర్మాణం చేయనుంది. బాలాజీ బస్టాండ్ ను మరో చోటకు తరలించనుంది. ఇక తిరుమలను ప్రణాళికాబద్ధమైన మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం అంటున్న టీటీడీ



యంత్రాంగం ఈ మేరకు చర్యలు చేపట్టింది. 2019లో ఐఐటి నిపుణులు తిరుమలకు రూపొందించిన మాస్టర్ ప్లాన్ ఇప్పటి వరకు అమలు కాకపోగా కూటమి ప్రభుత్వం విజన్ డాక్యుమెంటు తో తిరుమల అభివృద్ధికి శ్రీకారం చుట్టింది. ఈ మేరకు ఇప్పటికే విజన్ డాక్యుమెంట్ రూపొందించిన ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన మాస్టర్ ప్లాన్ లోని ముఖ్య అంశాలను ఆచరణలో పెట్టబోతోంది. హిందూ ధార్మిక కేంద్రమైన తిరుమలను ప్రణాళికాబద్ధమైన డిజైన్లతో రూపొందించనున్నట్లు ప్రకటించింది. టీటీడీలో అర్బన్ డెవలప్‌మెంట్ అండ్ టౌన్ ప్లానింగ్ వింగ్‌ను ఏర్పాటు చేయాలని భావిస్తోంది. తిరుమలలో పాదచారులకు అనుకూలంగా ఫుట్‌పాత్ లు, ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు అవసరమైన నిర్మాణాలు, స్మార్ట్ పార్కింగ్ సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని గుర్తించింది. పాత కాటేజీలను తొలగించి మరో 25 ఏళ్ల భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విజన్ డాక్యుమెంట్ రూపొందించిన టీటీడీ ఈ మేరకు మౌలిక సదుపాయాలను రూపొందించే ఆలోచన చేస్తోంది. టౌన్ ప్లానింగ్ లో నిపుణులైన రిటైర్డ్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ లను సలహాదారుగా నియమించుకుని తిరుమలలో మరింతగా ఆధ్యాత్మికత ఉండేలా అభివృద్ధి చేయబోతోంది. దాతలు నిర్మించే కాటేజీలకు సొంత పేర్లు కాకుండా టీటీడీ సూచించే పేర్లలో కాటేజీలకు పెట్టేలా దాతలు సహకరించాలని టీటీడీ బోర్డు కోరుతోంది. మరోవైపు తిరుమలలో పేరుకుపోయిన వ్యర్థాలను రెండు, మూడు నెలల్లో తొలగిస్తామని చెబుతోన్న టీటీడీ తిరుమలకు మరింత ఆధ్యాత్మిక శోభ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోంది. అంతిమ లక్ష్యంగా టీటీడీ భావిస్తోంది.

## తొలి టెస్టులో ఆస్ట్రేలియాపై

# భారత్ విజయం..!

**నమోదైన రికార్డులివే..**

**పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఆసీస్‌పై భారత్ 295 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో పలు రికార్డులు నమోదయ్యాయి.**

బోర్డర్ – గావస్కర్ ట్రోఫీలో టీమ్‌ఇండియాకు అదిరే ఆరంభం దక్కింది. పెర్త్ వేదికగా



జరిగిన మొదటి టెస్టులో ఆస్ట్రేలియాపై భారత్ 295 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో ఐదు టెస్టుల సిరీస్‌లో 1–0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. భారత్ నిర్దేశించిన 534 పరుగుల లక్ష్య ఛేదనలో ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో 238 పరుగులకు ఆలౌటైంది. ఆసీస్‌పై టీమ్‌ఇండియా 295 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. తొలి భారత్ 150 పరుగులకు, ఆసీస్ 104 పరుగులకు ఆలౌటైన సంగతి తెలిసిందే. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి ఎనిమిది వికెట్లు పడగొట్టిన భారత కెప్టెన్ బుమ్రా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఈ క్రమంలోనే ఆస్ట్రేలియా గడ్డపై అతను 8 మ్యాచ్‌ల్లోనే 40 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో భారత్ సూపర్ విక్టరీ సాధించడంతో పలు రికార్డులు నమోదయ్యాయి. అవేంటంటే..

**టెస్టుల్లో అత్యుత్త బౌలింగ్ ప్రదర్శన చేసిన భారత కెప్టెన్లు**

10/135 – కపిల్ దేవ్ %జం% వెస్టిండీస్, (అహ్మదాబాద్,1983)
10/194 – బిషన్ సింగ్ బేడీ %జం% ఆస్ట్రేలియా (పెర్త్, వాకా స్టేడియం,1977)
9/70 – బిషన్ సింగ్ బేడీ %జం% న్యూజిలాండ్ (చెన్నై,1976)
8/72 – జస్‌ప్రీత్ బుమ్రా %జం% ఆస్ట్రేలియా (పెర్త్, ఆప్టస్ స్టేడియం,2024)
8/109 – కపిల్ దేవ్ %జం% ఆస్ట్రేలియా (అడిలైడ్, 1985)

**ఆసియా వెలుపల భారత్‌కు అతిపెద్ద విజయాలు (పరుగుల పరంగా)**

318 పరుగులు – వెస్టిండీస్‌పై (నార్త్ సౌండ్, 2019)
295 పరుగులు – ఆస్ట్రేలియాపై (పెర్త్, ఆప్టస్ స్టేడియం, 2024)
279 పరుగులు – ఇంగ్లాండ్‌పై (హెడింగ్లీ, 1986)
272 పరుగులు – న్యూజిలాండ్‌పై (ఆక్లాండ్, 1968)
257 పరుగులు – వెస్టిండీస్‌పై (కింగ్‌స్టన్, 2019)

**ఆస్ట్రేలియాపై భారత్ అతిపెద్ద విజయాలు (పరుగుల పరంగా)**

320 పరుగులు – (మొహాలీ 2008)
295 పరుగులు – (పెర్త్, 2024)
222 పరుగులు – (మెల్‌బోర్న్, 1977)
179 పరుగులు – (చెన్నై, 1998)
172 పరుగులు – (నాగ్‌పూర్, 2008)

**21వ శతాబ్దంలో స్వదేశంలో జరిగిన సిరీస్‌ల్లో తొలి టెస్టులో ఆస్ట్రేలియా ఓడిపోయిన సందర్భాలు**

సౌతాఫ్రికాపై – పెర్త్ (వాకా స్టేడియం), 2008
సౌతాఫ్రికాపై – పెర్త్ (వాకా స్టేడియం), 2016
భారత్‌పై – అడిలైడ్ 2018
భారత్‌పై – పెర్త్ (ఆప్టస్), 2024

**ఆస్ట్రేలియా రెండు ఇన్నింగ్స్‌ల్లో ఆలౌటై 400 కంటే తక్కువ పరుగులు చేసిన సందర్భాలు (2000 సంవత్సరం నుంచి స్వదేశంలో)**

246 పరుగులు – సౌతాఫ్రికాపై (హెూబర్ట్, 2016)
342 పరుగులు – భారత్‌పై (పెర్త్, 2024)
356 పరుగులు – ఇంగ్లాండ్‌పై (మెల్‌బోర్న్, 2010)
369 పరుగులు – న్యూజిలాండ్‌పై (హెూబర్ట్, 2011)
395 పరుగులు – భారత్‌పై (మెల్‌బోర్న్, 2020)

# నిరుద్యోగ యువతకు అలెర్ట్..

**ఆ రంగంలో భారీగా ఉద్యోగావకాశాలు**

**దేశంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగం రోజురోజుకీ విస్తరిస్తోంది. రానున్న రెండేళ్లో ఈ రంగంలో అనూహ్య మార్పులు వచ్చే అవకాశం ఉందని తాజా నివేదికలో వెల్లడైంది. టీమ్‌లీజ్ ఎడ్యుటెక్ సంస్థ విడుదల చేసిన సర్వేలో పలు ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి..**

దేశంలో ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ రెట్టింపు కానుంది. టీమ్‌లీజ్ ఎడ్‌టెక్ విడుదల చేసిన నివేదిక ప్రకారం 2025–26 నాటికి ఈ రంగం రెట్టింపు కానుందని తేలింది. ఈ



కారణంగా ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ రంగంలో ఉద్యోగాలు భారీగా పెరగనున్నట్లు నివేదికలో వెల్లడైంది. ముఖ్యంగా ఫ్రెషర్స్ నియామకం భారీగా పెరగనున్నట్లు చెబుతున్నారు. ఇప్పటికే ఈ రంగాల్లో ఈ ఏడాది మొదటి భాగంగా ఉద్యోగాల కల్ప 27 శాతానికి పెరగగా, రెండో భాగంలో 32 శాతానికి పెరిగింది. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ ద్వారా 2019–20లో 263 బిలియన్ డాలర్ల ఆదాయం రాగా, 2025–26 నాటికి ఇది ఏకంగా 535 బిలియన్ డాలర్లకు పెరగనుందని అంచనా వేస్తున్నారు. ఏడాదికి 12.6 శాతం వృద్ధిరేటు నమదైనట్లు ఈ నివేదికలో వెల్లడైంది. ఈ వృద్ధీ గ్రామీణ, సెమీ అర్బన్ మార్కెట్లోకి ఫుడ్ ప్రాసెసింగ్ చొచ్చుకుపోయేలా చసింది. డైరీ, ఆర్‌టీఈ ఫుడ్, స్నాక్స్, ఫ్రోజెన్ మాంసం వంటి రంగాల్లో ఉపాధి అవకాశాలు ఎక్కువగా లభించినట్లు నివేదిక చెబతోంది. ముఖ్యంగా సరఫరా గొలుసుతో పాటు మార్కెట్ పరిశోధన రంగాలలో ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నాయని నివేదిక హైలైట్ చేసింది. టీమ్‌లీజన్ ఎడ్‌టెక్ వ్యవస్థాపకుడు, సీఈఓ శంతను రూజ్ ఈ విషయమై మాట్లాడుతూ.. 'ఫాస్ట్‌మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్‌లో తాజా ప్రతిభకు డిమాండ్ పెరగడం గ్రామీణ, సెమీ అర్బన్ మార్కెట్లో లోతైన విస్తరణకు కారణంగా చెప్పొచ్చు. ఇది భారతదేశ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ వేగవంతమైన వృద్ధికి ఆజ్యం పోసింది' అని చెప్పుకొచ్చారు. ఇక ఫాస్ట్‌మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ కంపెనీలు నైపుణ్యం కలిగిన ఫ్రెషర్‌లను నియమించుకోవడంపై దృష్టిసారించాయని నివేదిలో హైలెట్ చేశారు. ఫుడ్ ఇంజనీర్లు బెంగళూరులో 41 శాతం, లాజిస్టిక్స్ కోఆర్డినేటర్లు ఢిల్లీలో 39 శాతం, హైదరాబాద్‌లో సప్లై అండ్ డిస్ట్రిబ్యూషన్ చైన్ పొజిషన్‌లు 37 శాతం, బ్రాండ్ మేనేజ్‌మెంట్ ట్రైనీలు బెంగళూరులో 34 శాతం మందిని నియమించుకుంటున్నారు. సర్వేలో భాగంగా 526 చిన్న, మధ్యతరహా కంపెనీలను ఎంచుకున్నారు. టైర్1, టైర్2 నగరగాలతో పాటు 14 ప్రాంతాలను పరిగణలోకి తీసుకున్నారు.

### శీతాకాలం సందర్భంగా దుప్పట్లు పంపిణీ చేసిన

# ఈఎంసీ ఫౌండేషన్


**దుత్తలూరు నవంబర్ 25 సూర్య న్యూస్** : మండలంలోని ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు తిరుపతి జిల్లా ఓజిలి మండలం, రాజుల పాలెం , గూడూరు మండలం, చవటపాళెం మరియు గూడూరు పట్టణంలో గల గాంధీ నగర్ లోని గ్రామాలలో చర్చి సంఘ విశ్వాసులకు మరియు పేదలకు ఆదివారం దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంబంధించి చర్చి సంఘ కాపరులు పాస్టర్ సుధాకర్, పాస్టర్ మరియన్ కుమార్, పాస్టర్ అనిల్, బ్రదర్ చంద్రన్న, పాస్టర్ సువార్త రాజు, పాస్టర్ డానియల్, పాస్టర్ పీటర్, వారి సూచనలు, సలహాలు మేరకు, వారి చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈఎంసీ ఫౌండేషన్ కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందువల్ల ఈఎంసీ ఫౌండేషన్ ద్వారా పేదలకు , వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని, అలాగే ఈ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు మరెన్నో చేయడం జరిగుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా ఈరోజు మేము ఈ కార్యక్రమాలు చేయగలుగుతున్నామంటే అది కేవలం యేసయ్య కృప వలననే తప్ప మరొకటి కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ విశ్వాసులు, సేవకులు, వృద్ధులు, పేదలు మరియు తదితరులు ఉన్నారు.



### మంత్రి లోకేష్ ను కలిసిన కాకినాడ జిల్లా

# టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

**కాకినాడ బ్యూరో/జగ్గంపేట నవంబర్ 25 సూర్య న్యూస్** అమరావతిలోని మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి జాతీయ టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను ఆయన చాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసిన కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ ఈ సందర్భంగా వారు ఇద్దరు జిల్లాలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు, ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఓట్లు నమోదు కార్యక్రమం పైన చర్చించుకున్నారు. జ్యోతుల నవీన్ వెంట కాకినాడ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కోర్పు సాయితేజ, జగ్గంపేట నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు అనుకూల శ్రీకాంత్, టిడిపి నాయకులు తుమ్ కుమార్ తదితరులు ఉన్నారు.



# ఒక్క దరఖాస్తు కూడా బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా చూడాలి

### అర్జీలు ఏట్ టు వ్యూ పెండింగ్ ఉండకూడదు

### జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య


**కర్నూలు నవంబరు 25 సూర్య న్యూస్** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ఏ ఒక్క దరఖాస్తు కూడా బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ డా. బి. నవ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారాల పై అధికారులతో సమీక్షించారు..ఏట్ టు వ్యూ (Yet to View) కు సంబంధించి 93 అర్జీలు ఇంకా చూడాల్సి ఉందని అందులో రెవెన్యూకు సంబంధించి 55 అర్జీలు ఎక్కువ శాతం పెండింగ్ లో ఉన్నాయని వెంటనే అర్జీలను ఓపెన్ చేసి చూడాలన్నారు. అదే విధంగా పోలీసు శాఖకు సంబంధించి కూడా 30 అర్జీలు ఇంకా ఓపెన్ కూడా చేసి చూడలేదని సంబంధిత అధికారి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ పోలీసు అధికారులను సూచించారు. అదే విధంగా రీఓపెన్ కేసులకు సంబంధించి రెవెన్యూలో 10, పోలీసు శాఖలో 5 పెండింగ్ ఉన్నాయని వాటిపై ఫీల్డ్ ఎంక్వైరీ చేసి సరైన ఎండార్స్మెంట్ ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రీఓపెన్ కేసులకు సంబంధించి ఆదోని ఆర్డీఓ 5, పత్తికొండ ఆర్డీఓ 3, పంచాయతీ రాజ్ ఈఈ ఆదోని 2, ఎమ్మిగనూరు రూరల్ 2, ఆర్ అండ్ బీ ఎస్ 2, మున్సిపల్ కమీషనర్ ఆదోని, పంచాయతీ రాజ్ ఎస్ఈ, డిఐజి, ఎస్హెచ్ఓ ఆదోని, దేవాదాయ శాఖ, కోడుమూరు సర్కిల్ వద్ద చేరొక దరఖాస్తు పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాల న్నారు.గ్రీవెన్స్ ఆడిట్ చేసిన కేసులు పోలీసు, మున్సిపల్, రెవెన్యూ శాఖలో ఎక్కువ శాతం పెండింగ్ ఉన్నాయని అధికారులు వారి లాగిన్ లో వెరిఫై చేసి పరిష్కరించాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.సిఎం గ్రీవెన్స్ కు సంబంధించి జిల్లాలో ఇంకా 17 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని అందులో పత్తికొండ ఆర్డీఓ 5, కర్నూలు ఆర్డీఓ 4, సబ్ కలెక్టర్ ఆదోని 4, సహాయ కమీషనర్ దేవాదాయ, జిల్లా రిజిస్ట్రార్, కర్నూలు డిఎస్పీ, ఐసిడిఎస్ కర్నూలు వద్ద చేరొక దరఖాస్తు పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కొండయ్య, చిరంజీవి, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## సమస్యలను పరిష్కరిస్తాం - పసుపులేటి రాజు

**రాయదుర్గం నవంబర్ 25 సూర్య న్యూస్** 17 18 వార్డులో భవిత సెంటర్ పర్యవేక్షించి సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తామని రాయదుర్గం పట్టణంలోని భవిత సెంటర్ ను తనిఖీ చేసి సమస్యలను పరిష్కరిస్తామన్న టీడీపీ పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోనే భవిత సెంటర్ను టిడిపి నాయకులతో కలిసి పరిశీలించారు ముఖ్యంగా భవిత సెంటర్లో టాయిలెట్లు మరియు పలు సమస్యలపై అడిగి తెలుసుకున్నారు ఈరోజు ప్రత్యేకంగా భవిత సెంటర్ ను పరిశీలించి సెంటర్లోని సమస్యలను తమ దృష్టికి రావడంతో సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి రాజు మరియు వార్డ్ ఇన్చార్జులు వేణుగోపాల్ మరియు కర్రీ అన్న నాయకులు విజయ్ కుమార్ పై తోట్ల శీను. ప్రహల్లాద. దాసరి సత్తి. బంజి ఓబయ్య పాల్గొన్నారు.




# కూటమి నేడు-నాడు చూడండి

### వైసిపి నాడు-నేడు కాదు...సోమందేపల్లి సాయినగర్‌లో నూతన సిసి రోడ్లు పరిశీలించిన మంత్రి సవితమ్మ

**సోమందేపల్లి నవంబర్ 25 సూర్య న్యూస్**







గత ఐదేళ్ళలో వైసిపి చేయని అభివృద్ధిని,కేవలం మేము ఐదు నెలల్లోనే చేసి చూపామన్నారు మంత్రి సవితమ్మ ,శ్రీ సత్యసాయిజిల్లా సోమందేపల్లి మండల కేంద్రంలోని సాయినగర్ లో ఎన్ ఆర్ జీ యస్ నిధుల క్రింద నిర్మిస్తున్న,నూతన రోడ్లు, డ్రైనేజీలను సోమవారం పరిశీలించిన రాష్ట్ర బిసి సంక్షేమ,జౌళి,చేనేత శాఖా మంత్రి సవితమ్మ ,ఈ సందర్భంగ మంత్రి సవితకు సాయినగర్ వాసులు అడుగడుగున మంగళ హారతులతో, శాలువాలతో సన్మానించి,పూల మాలలు వేస్తూ స్వాగతం పలికారు. ఇందులో భాగంగ నూతన రోడ్లు పరిశీలించి, డ్రైనేజీలు, సిసి రోడ్లు నాణ్యత గా నిర్మించాలని కాంట్రాక్టర్లకు చెప్పారు,గత వైసిపి ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ప్రజలను మోసం చేయడం,రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడంప్రజలకు తెలిసిందే, విజనరీ ఉన్న మా నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు పై నిందలు వేయడమే చేసాడు తప్ప,రాష్ట్ర అభివృద్ధి పై దృష్టి పెట్టలేదని,ఆంధ్రప్రదేశ్ ను అప్పులాంధ్రప్రదేశ్ గా చేసాడని ఆగ్రహం వ్యక్త పరిచారు.ఇది కూటమి ప్రభుత్వం నేడు–నాడు అని,ఇది వైసిపి నాడు–నేడు కాదని అన్నారు.ప్రజలకు ఇచ్చిన మాట నెలబెట్టుకోవడంలో మా నాయకుడు,సీఎం చంద్రబాబు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు, కూటమి ప్రభుత్వం మాట తప్పరని,నేడు జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని,ఇదంత మా సీఎం చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ చలువేనని,సీఎం చంద్రబాబు, ప్రతిష్టాత్మకంగా తల పెట్టిన విజన్ 2047 పనులు త్వరలో మొదలవుతాయని రాబోయే రోజుల్లో ఆంధ్ర ప్రదేశ్ ను,స్వర్ణాంధ్రప్రదేశ్ గా యావత్ ప్రపంచం చూస్తుందన్నారు.ఈ సందర్భంగ తేదేపాకు అత్యధిక మెజారిటి అందించిన సోమందేపల్లికి అదే రీతిలో నిధులు మంజూరు చేయిస్తానని,పెనుకొండ నియోజకవర్గ అభివృద్ధి బాటలో నిలబెడతామని అన్నారు.అనంతరం తేదేపా సభ్యత్వాలు అత్యధికంగ చేసి,ప్రజల్లో చైతన్యం తెచ్చినందుకు బూత్ కన్వీనర్లు,నాయకులు,మెంబర్లకు శాలువాలతో సన్మానించారు. మంత్రి సవితమ్మ ,ఈ కార్యక్రమంలో కన్వీనర్ సిద్ధలింగప్ప,పట్టణ అద్యక్షుడు వడ్డే సూరి,మాజి జెడ్పిటిసి వెంకటరాముడు,వాల్మికి కార్పోరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు,హిందుపురం పార్లమెంటు తేదేపా కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్,సూర్యనారాయణ,మాజి ఎంపిటిసి కిష్టప్ప,దండోరారామాంజనేయులు,రంగప్ప,సోమందేపల్లి మండల తొగటవీర క్షత్రీయ సంఘం అద్యక్షులు సిసి హరి,రంగన గోపాల్,గట్ట మహేంద్ర,కోతుల మూర్తి, నిమ్మకాయల ప్రసాద్,డిఆర్,మాజి ఎంటిసి ప్రభాకర్, చలపతి, పిఎన్ రామాంజి,జనసేన కన్వీనర్ జబీవుల్లా, జనసేన నాయకులు సాన్వే ఇంటర్నెట్ సెంటర్ నాగరాజు, ఏబి ఆంజనేయులు,మాగెచెరువు సర్పంచు నరసింహ,చెన్నాపురం అంజి,మద్దిలేటి,మోహన్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, కూటమినాయకులు,తదిరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీలకు సౌర విద్యుత్తు అందించడానికి ప్రణాళికలు

### రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు


**పాడేరు నవంబరు 25 సూర్య న్యూస్:** పేద షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల లబ్ధిదారులకు సౌర విద్యుత్తు అందించడానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్లు, ఐటిడి ఏ పి ఓలు, గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు, ఎపి ఇపిడిసి ఎల్ అధికారులతో అమరావతి నుండి సోమవారం సోలార్ విద్యుత్తు సౌకర్యం, రాయితీలు పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీ ఎం మాట్లాడుతూ 200 యూనిట్లు లోపు వినియోగిస్తున్న లబ్ధిదారులకు ఉచితంగా విద్యుత్తును అందిస్తున్నామన్నారు. సౌర విద్యుత్తు ఏర్పాటు చేసుకోవడానికి ఆసక్తి చూపించే లబ్ధిదారులకు రాయితీలు అందిస్తామన్నారు. లబ్ధిదారులకు ఇంటి పైకప్పుపై సోలార్ ప్లేటులు ఏర్పాటు చేయడానికి అవసరమై స్థలం ఉండాలన్నారు. 1 కిలో వాట్ సౌర విద్యుత్తు ఏర్పాటు చేయడానికి రూ.50 వేలు ఖర్చవుతుందని రూ.30 రాయితీ అందిస్తామని రూ.20 వేలు చెల్లించాలని అన్నారు. 2 కిలో వాట్ల సోలార్ కు రూ.60 వేలు రాయితీ, రూ.40 వేలు లబ్ధిదారుని వాటాగా చెల్లించవలసి ఉంటుందన్నారు. 3 కిలో వాట్ల పై బడిన సోలార్ విద్యుత్తు ఏర్పాటు చేసుకునే వారికి రూ.78 రాయితీ ఇస్తామని రూ.1లక్ష 45 వేలు లబ్ధిదారుడు చెల్లించాలన్నారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్, ఐటిడిఏ పి ఓ వి. అభిషేక్, ఎపి ఇపిడి సి ఎల్ ఎస్. ఇ. జి. ఎన్. ప్రసాద్, డి. ఇ. ఇ డి. భాస్కర రావు తదితరులు పాల్గొన్నారు.





## నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న పెనుకొండ టిడిపి నాయకులు

**పెనుకొండ నవంబర్ 25 సూర్య న్యూస్ :** పెనుకొండ నగర పంచాయతీ మంగాపురం గ్రామంలో టిడిపి నాయకులు చంద్రకాంతమ్మ నారాయణనాయక్ లు యొక్క నూతన గృహప్రవేశం శుభకార్యక్రమం సందర్భంగా హాజరైన తెదేపానాయకులు, ఈ కార్యక్రమంలో పెనుకొండపట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు,మండల రూరల్ కన్వీనర్ సిద్దయ్య,మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, హేమలత, శ్రీదేవి,నారాయణ స్వామి,రఘు, రామలింగ,త్రివేద, కృష్ణమూర్తి బోయ నంజుండా, పులుగూర శ్రీనివాసులు, బాబిరెడ్డి, కటికర ఖన్నా,శివా నాయక్, గోపాల్, శంకరా, చంద్ర, ఫొటోగ్రాఫర్ సూరి తదితరులు పాల్గొన్నారు.



### శాసన మండలి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి

# గోపిమూర్తిని గెలిపించండి

**కుక్కునూరు నవంబర్ 25 సూర్య న్యూస్** పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి గోపిమూర్తిని గెలిపించండి అని ఆదివాసీ సంక్షేమ పరిషత్ (ఆటా) జిల్లా అధ్యక్షులు సరియం నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం నాడు ఎమ్మెల్సీ అభ్యర్థి గోపిమూర్తి గెలుపు కోరుతూ మండలంలో కుక్కునూరు, చీరవల్లి, మాధవరం, అమరవరం పాఠశాలలో ఓటు అభ్యర్థిస్తూ యుటిఎఫ్,ఆదివాసీ సంక్షేమ పరిషత్,ప్రజా సంఘాలు నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ రానున్న శాసనమండలి ఉప ఎన్నికల్లో అర్హులను సమర్ధనుకోవాలని ఎన్నుకునే ముందు ఎవరిని ఎందుకు ఎన్నుకోవాలో ఉపాధ్యాయులంతా ఆలోచించి మన తరఫున నిలబడే వారిని మన సమస్యలపై ప్రశ్నించే వారిని మన పోరాటాలు తుడుండేవారిని గెలిపించుకోవాలని అటువంటి వ్యక్తి ఇప్పుడు పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బుర్ర గోపి మూర్తి పోటీ చేస్తున్నారని ఈయనకి ఉపాధ్యాయులంతా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ప్రతి ఒక్కరూ గెలిపించాలని ఆయన కోరారు రాజకీయ పార్టీలు ప్రాపకంతో గెలిచినవారు రాజకీయంగా వచ్చే లబ్ధి కోసం మాత్రమే ప్రాక్లాడతారు కానీ ఉపాధ్యాయులు కార్మికులు ప్రజల సమస్యలు పట్టించుకోరని అన్నారు అధికార అధికార పార్టీల అండతో గెలిచినవారు ప్రవేట్ సంస్థలు పనిచేసే టీచర్ల కోసం తప్ప ఉద్యోగుల కోసం ఏమి చేయరని పిడిఎఫ్ అభ్యర్థులు ఏమి చేస్తారనేది గతంలో ఎమ్మెల్సీగా ఉన్న సాక్షి చూపించారని ఆయన అన్నారు చివరివరకు ఉద్యోగులు కార్మికుల సమస్యలపై పోరాడుతూనే ఆయన ప్రాణం విడిచారని ఆయన వారసత్వంగా ఇప్పుడు ఉప ఎన్నికల్లో పోటీ చేయుచున్న గోపి మూర్తిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని కావున ప్రతి ఒక్కరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆయనను చట్టసభకు పంపించాలని కోరారు. ఈ ప్రచారంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కమలకుమార్, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బానారి బాలకృష్ణ, సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపద్యక్షలు వై.నాగేంద్రరావు, మండల కార్యదర్శి భయ్యాన శ్రీను, యుటిఎఫ్ మండల అధ్యక్షులు,కార్యదర్శి నాగేశ్వరావు,తాడేపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



### విద్యుత్ అనుమతులు లేకుండా విద్యుత్ ను వినియోగించుకుంటున్న

# నర్సరీ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

**కుక్కునూరు నవంబర్ 25 సూర్య న్యూస్** : అక్రమంగా నిర్వహిస్తున్న నర్సరీలపై చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి భయ్యాన శ్రీను ప్రభుత్వాని డిమాండ్ చేశారు. సోమవారం నాడు తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవిన్స్ కి వచ్చిన ఆర్.డి.ఓ కి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీపీఎం బృందం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ కుక్కునూరు, మండలంలోని, బోనగిరి, అల్లిగూడెం, ఇబ్రహీంపేట, గణపవరం, బంజరగూడెం, రాయిగూడెం, వెంకటాపురం,వేలేరు తదితర గ్రామాల్లో సుమారుగా 500 వరకు జమయిలు మొక్కలు పెంచి, విక్రయించడం కోసం నర్సరీలు నిర్వహిస్తున్నారు. అట్టి నర్సరీలు నిర్వహిస్తున్న యాజమాన్యాలు ప్రాథమిక నియమాలు పాటించకుండ ఎవరు ఇష్టం వచ్చినట్లు వారు నర్సరీలను, గిరిజన భూములను గిరిజనుల పేరు మీద గిరజనేతరలు నర్సరీలు నడుపుతున్నారని. ఇక్కడ ప్రాంతంకు చెందిన వారే కాకుండా తెలంగాణ ప్రాంతాలకు చెందిన వారు కుడా ఇక్కడ అమాయక గిరిజనులను మోసం చేస్తూ నర్సరీలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఆ నర్సరీలకు రెవెన్యూ అధికారులు నుండి అనుమతులు లేకుండా విద్యుత్ అధికారులు మీటర్లు బిగించి విద్యుత్ ను అక్రమంగా వినియోగించుకుంటున్నారు. దీని వలన మండలంలో లో ఓల్టేజ్ సమస్యలుతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాటి అక్రమ నిర్వహణ వలన భూగర్భ జలాలు మొత్తం ఇనికి పోవడంతో అక్కడ ఉన్న చిన్న,సన్నకారు రైతులు మరియు ప్రజలు మంచి నీటి సదుపాయం లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అక్రమ నర్సరీల నిర్వహణకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకుని సంబంధిత నర్సరీ యాజమాన్యంపై చర్యలు తీసుకుని ప్రజలకు న్యాయం చేయగలరని, ఆటో కార్మికులకు మండల కేంద్రంలో పార్కింగ్ స్థలం కేటాయించి, పికపింగ్, డ్రాపింగ్ పాయింట్ ఏర్పాటు చేయాలని, నిర్వాసితులు సమస్యలు పరిష్కరించాలని, పునరావాస కేంద్రంలో నిర్వాసితులకి ఇచ్చిన ఇండ్లు ప్రస్తుతం మార్కెట్ ధరకు అనుగుణంగా పరిహారం చెల్లించాలని సీపీఎంగా డిమాండ్ చేస్తున్నాము అని సమస్యలు వెంటనే పరిష్కరించకుంటే ఉద్యమాలు చేపడతాము అని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు, మండల కమిటీ సభ్యులు యర్నం సాయికిరణ్, శాఖ కార్యదర్శి ఎం.డి.ఫుల్లు తదితరులు పాల్గొన్నారు.



సూర్య

మంగళవారం 26 నవంబర్, 2024

# గిరిజనేతరులతో బేరసారాలు...?

**ఆ..గిరిజనేతరుని వ్యాపార సముదాయం బుర్రపాడు**

**పంచాయతీ, మండల రెవిన్యూ అధికార్లు అమ్ముడు**

**పోయారనడానికి ఇది చాలదా..?**

**సూర్య న్యూస్ ప్రత్యేక కథనం - 3**

**పాడేరు నవంబర్ 25 సూర్య న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న చింతల వీధి పంచాయతీ లో జరిగిన భూ





దందాలు, ప్రభుత్వ భూమి ఆక్రమణ దారులు సర వేగంగా భవంతులు, వ్యాపార సముదా యాలు నిర్మాణాలు చేస్తున్న వాటికి సంబంధిత వరుస కథనాలు ప్రచారం చేస్తున్న విషయంపాఠకులకు తెలిసిం దే.... సాత్వి దిన పత్రిక లోతు గా వెళ్లి విషయాలు సేకరించే క్రమంలో అంత చిక్కని చీకటి ఒప్పందాలు బట్టబయలు అవుతూన్నా యంటే నమ్మ శక్యం లేదా...? చింతల వీధి పంచాయతీ లో జరిగిన భూ దందాలు పై ఇప్పటికే సూర్య దిన పత్రిక 2 వరుస కథనాలు ఇచ్చిన ఇంక ఇంక వెలుగులోకి చీకటి ఒప్పందాలు బట్టబయలు అవుతుంది... ఇదిగో గతంలో ఈ పంచాయతీ లో వి ఆర్ ఓ గా పనిచేసి ప్రస్తుతం హుకుంపేట మండలం మెరకచింత పంచాయతీకి బదిలీపై వెళ్లిన ఈ వి ఆర్ ఓ నేరుగా గిరిజనేతరులతో బహిరంగంగానే సెటిల్మెంట్ చేసుకోవడం అధిక మొత్తంలో డబ్బు తీసుకుని పచ్చ జెండా ఊపి సైగ చేయడం.. ఇంకేముంది ఇస్తానుసారంగా భావనలు వ్యాపార సముదాయాలు నిర్మాణాలు చేస్తున్నారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న (ఇతనిపై) స్వయానా జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, పీవో లు సిరియస్ అయినా సందర్భాలు లేకపోలేదు.... అయిన కుక్కతోక వంకర అనట్లు దున్నపోతు మీద వాన చినుకు పడ్డ లెక్కచేయని దానిలాగా... నాకేం అంత సమకూర్చుకొన్నాను ఐ డోంట్ కేర్ అన్నట్లు వ్యవహరించ సాగాడు. ఎట్టకేలకు సాధారణ బదిలీలో వెళ్ళడానికి ఇష్టం లేకపోయినా వెళ్ళల్సివచ్చింది. అయిన రాత్రుళ్లు చక్కబెడుతూనే వస్తున్నాడంటే ఎంత భారీ తెగించి చేతి నిండా సొమ్ము సంపాదించాడో. అర్థం చేసుకోవాలి.దానికి తోడు మండల రెవిన్యూ అధికార్లు ఇతనికి వెన్ను దన్నుగా ఉన్నట్లు సమాచారం..? మరో విశేషం ఏమిటంటే... రెండు దుకాణాల నిర్మిస్తే వి ఆర్ ఓ కు కొన్ని దాంతో వాటా, మరి కొన్ని దాంట్లో మండల రెవిన్యూ అధికార్లు కు మరొక నిర్మాణ దారుడు ఇవ్వడానికి అంగీకారం కుదుర్చు కొన్నట్లు స్థానికులు చెబుతున్నారు. చింతల వీధి పంచాయతీ పరిదిలో ఎన్ హెచ్ 516ఇ రోడ్డుకి ఇరువైపులా ఉన్న దుకాణంలో ఎక్కువ మంది గిరిజనేతరులె నిర్మాణాలు చేయడం ఆశ్చర్యానికి గురి కావాల్సిన పరిస్థితి... ఇప్పటికే 102 మంది నిర్మాణ దారులను గుర్తించి ల్యాండ్ మార్క్ చేశారు. వీరిలో 36 మందికి కాలి చేయాలని నోటీసులు కూడా జారీ చేసారు. కానీ ఎటువంటి స్పందన లేదు. ఈ భూ దందాలో పంచాయతీ అధికార్లు మొదలు కొని మండల రెవిన్యూ అధికార్లు వరకు కోట్లలో చేతులు మారిందని స్పష్టంగా అర్థం అవుతుంది...అందుకే ల్యాండ్ మార్క్ చేసినా తగ్గేది లేదు నోటీసులు ఇచ్చిన తగ్గేది లేదని వీరంతా ఎంత దిమగా వున్నారో అర్థం అవుతుంది.

# వర్కింగ్ జర్నలిస్టులకు... ఇల్లు పట్టాలి ఇవ్వాలి

**తాసిల్దార్ కి వినతిపత్రం సమర్పించిన పాత్రికేయులు**


**పామిడి నవంబర్ 25 సూర్య న్యూస్ :** ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేసే వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని సోమవారం పామిడి తాసిల్దార్



శ్రీధర్ మూర్తికి పాత్రికేయులు వినతి పత్రం సమర్పించారు అనంతరం పాత్రికేయులు మాట్లాడుతూ ప్రజా సమస్యల కోసం ఎల్లప్పుడు ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు వచ్చినా సమస్య తెలుసుకొని ప్రభుత్వానికి అధికారులకు సమస్యలు తెలియజేస్తున్నటు వంటి పాత్రికేయులకు ఎక్కడ జీతాలు లేకుండా కేవలం ప్రజల కోసం ప్రభుత్వం కోసం పనిచేసే పాత్రికేయులకు ఇళ్ల పట్టాలి ఇవ్వమంటే గతంలో ఉన్న తాసిల్దారు పెండింగ్ లో ఉన్న స్థలాలు చూపించి పాత్రికేయులకు స్థలాల వారికి గొడవలు సృష్టించారు మీరు ఎలాగైనా పెండింగ్లో ఉన్న స్థలాలు కాకుండా మీరు కచ్చితంగా మాకు న్యాయం చేయాలన్నారు. అనంతరం తాసిల్దార్ శ్రీధర్ మూర్తి మాట్లాడుతూ నా పరిధిలోకి వచ్చినటువంటి మీ సమస్యను ఎక్కడైనా పై అధికారులతో కలెక్టర్ ఉత్తర్వులు మేరకు కచ్చితంగా ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలు ఇస్తామన్నారు ఎల్లప్పుడూ మా కోసం పని చేసే వ్యక్తులు మీరే గనుక నీకు పై అధికారులతో మాట్లాడి కచ్చితంగా స్థలాలు చూపిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల సర్వే మురళి పాత్రికేయులు కత్రిమల సుబ్బు, మల్లికార్జున ,సీనా, శివ, మురళి,గోపాల్, రఘు, బీమా, సూరి ,రఫీ , తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ సమస్యల కారణంగా విద్యార్థులను ఇబ్బంది పెట్టరాదు

**కాకినాడ బ్యూరో నంబర్ 25సూర్య న్యూస్ :** ఫీజు రీయింబర్స్మెంట్ సమస్యల కారణంగా ఏ విద్యార్థికి హాల్ టిక్కెట్లు నిరాకరించడం తరగతులకు లేదా ప్రాక్టికల్



పరీక్షలకు హాజరుకాకుండా నిరోధించడం చేయరాదు. ఎవరైనా అటువంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి కళాశాల యాజమాన్యాలను హెచ్చరించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే అన్ని కళాశాలలకు యూఓ నోట్ ను కూడా పంపింపించామన్నారు. జిల్లాలోని పలు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల నుండి ఫీజులు చెల్లించాలని ఒత్తిళ్లు తెస్తున్నట్లు తరగతులకు హాజరు కానీయకుండా హాల్ టిక్కెట్లు ఇవ్వకుండా పరీక్షలకు హాజరయ్యేందుకు ఆటంకం కల్గిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.ఫీజు రీయింబర్స్మెంట్ అందుకునే విద్యార్థులను వారి తల్లిదండ్రులను కళాశాలల యాజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికే ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించిన ఫీజు రీయింబర్స్మెంట్ను కళాశాలలకు నేరుగా విడుదల చేస్తామని పాత బకాయిలు కూడా క్రమంగా చెల్లించబడతాయని స్పష్టంగా ప్రకటించిందన్నారు. ఇప్పటికే ఈ విషయాన్ని కళాశాలల యాజమాన్యాలకు తెలియజేయడం జరిగిందన్నారు.ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించి విద్యార్థుల తల్లిదండ్రుల నుండి బలవంతపు ఫీజు వసూళ్లకు పాల్పడినా హాల్ టికెట్లను ఇవ్వకుండా విద్యార్థుల పరీక్షలకు హాజరు కానీయకుండా ఆటంకం కలిగించినా సంబంధిత విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి హెచ్చరించారు.

# పార్టీ కోసం పనిచేయని వారికి పదవులు ఎందుకు...?

**ఉప ముఖ్యమంత్రి మాటలు బేకాతారు...?..చోద్యం చూస్తున్న జిల్లా అధ్యక్షులు..లబోదిబోమంటున్న జనసైనికులు.. ?**

**పామిడి నవంబర్ 25 సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రజల కోసం అభిమానుల కోసం కష్టాలు పడి కార్యకర్తలే నాకు బలం అంటూ ఎవరెన్ని ప్రలోభాలు పెట్టిన ఎంతమంది కాపు సంఘం నాయకులు బెదిరించిన నాకు కావలసింది కార్యకర్తలే నా వెనక కార్యకర్తల ఆశీస్సులతోనే అందరి అభిమానంతోనే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. నాలుగు నెలలు పూర్తి గడిచిన గుంతకల్ నియోజకవర్గం పామిడి పట్టణంలో మాత్రం కొంతమంది పార్టీలు పదవులు తీసుకుని పార్టీ పరువు తీయడమే గాక ఎవరికి వారే యమునా తీరంలో చేస్తున్న నాయకులపై చర్యలు తీసుకోకుండా జిల్లా యంత్రాంగా ఉండటంపై పలు అనుమానాలకు తావిస్తోందని పామిడి పట్టణ జన సైనికులు ఆరోపిస్తున్నారు పామిడి పట్టణంలో పదవులు తీసుకుని ఒక నాయకుడు నేనే పార్టీ కోసం పనిచేశాను పార్టీ స్థాపించినప్పటి నుంచి ఉన్నాను మీరు ఎవరైనా నాతో వస్తే కలవండి లేకపోతే మీ ఇష్టం అంటూ పార్టీ పరువు తీస్తున్న కార్యకర్తలను ఎక్కడ ఏమాత్రం పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నాడు ఎవరైనా అడిగితే వారితో నాకేం పని నేను ప్రజారాజ్యం పార్టీ స్థాపించినప్పటి నుంచి పార్టీలోనే ఉన్నాను అంతా నాకు తెలుసు మీరు ఎవరు నన్ను అడగడానికి అని ఏదోచ్చంగా చెప్పడంపై పల అనుమానాలకు తావిస్తోందని జన సైనికురాలు ఆవేదన వ్యక్తం చేస్తుంది. ఈ నాయకుడు ఎంత పార్టీకి చెడు చేసిన నియోజకవర్గం నాయకులు జిల్లా నాయకులు అతనికి వత్తాసు పలకడం పై పలు అనుమానాలకు తావిస్తోంది ఎందుకంటే గుంతకల్లు నియోజకవర్గం నుంచి గత పది రోజుల నుంచి పార్టీలో పదవులు తెచ్చుకున్న వారు ప్రమాణ స్వీకారాలు చేసుకున్న కనీసం పామిడి పట్టణంలో ఒక్క కార్యకర్తలను కూడా పీల్చుకొని పోలేనా నాయకులకు పదవులు ఎందుకని కార్యకర్తలు గుసగుసలాడుతున్నారు ఎందుకంటే పవన్ కళ్యాణ్ పిచ్చి అభిమానంతో ఎవరికి ఏం చెప్పుకోవాలో దిక్కుతోచని పరిస్థితుల్లో కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అటు పవన్ కళ్యాణ్ అంటే అభిమానము ఇటు పార్టీపై ప్రేమ అనురాగాలతో ఇంత కాలము వేచి చూస్తున్నాం కానీ ఆ నాయకుడు మాత్రం జనసైనికులు కార్యకర్తల కంటే పక్క పార్టీ కార్యకర్తల పైన ఉన్న ప్రేమ జన సైనికుల లేదు ఎందుకంటే జనసైనికులు ఎవరికి ఎక్కడ భయపడకుండా కేవలం పవన్ కళ్యాణ్ అభిమానంతోనే ముందుకెళ్తున్నారు ఆ నాయకుడు చేసిన పుణ్యమా అని గత నాలుగు సంవత్సరాల నుంచి కార్యకర్తలు ఏ ఒక్కరు కూడా ముందుకు రాకుండా కేవలం ఏవైనా ఉమ్మడి సమావేశాలు పెడితే ఆ నాయకుడుతో పాటు ఇద్దరు పీల్చుకొని పోవటం అతనికి వస్తుంది రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏమో నేను ప్రజల కోసమే పని చేస్తాను కార్యకర్తలే నాకు అండదండలు అంటారు పామిడి పట్టణంలో మాత్రం పవన్ కళ్యాణ్ మాటలు భేతాలు చేస్తూ పార్టీ పరువు తీస్తున్నారు ఇప్పటికైనా ఆ నాయకుడు పై చర్యలు తీసుకొని పదవి తప్పించి పార్టీ కోసం పనిచేసే వారికి పదవులు ఇస్తే అందరికీ బాగుంటుందని జన సైనికులు కోరుతున్నారు.

# కలెక్టర్ ని కలిసిన బోగోలు నాయకులు

**ఓటర్ జాబితా తప్పుల తడకగా ఉందని ఫిర్యాదు**

**బాగోలు నవంబర్ 25 సూర్య న్యూస్ :** బోగోలు చెరువు ఆయకట్టు దారులు సోమవారం జిల్లా కలెక్టర్ ని కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బోగోలు చెరువు నీటి వినియోగదారుల ఓటర్ జాబితా తప్పుల



తడకగా వుంది అని ఈ విషయమై బోగోలు తహసీల్దార్ కి గతంలో ఫిర్యాదు చేసి ఉన్నామని కానీ ఇంతవరకు ఓటర్ జాబిటేని సవారించ్చినట్టు కానీ మేము యిచ్చిన ఫిర్యాదు పై ఏమి చర్యలు తీసుకున్నది తెలియచేయకుండా గొప్యత పాటిస్తున్నారని దీని లో భాగంగా సర్వే నెంబర్ 175 ఈ లో కేవలం 40 సెంట్లు మాత్రమే బోగోలు చెరువు ఆయకట్టులో ఉన్నట్లు నీటి పారుదల శాఖవారు తెలియచేసి ఉండగా రెవిన్యూ వారు సుమారు 7 ఎకరాలకు వివిధ భిన్నలలో అయ్యాకట్టుదారులను ఓటర్ జాబితాలో చేర్చి వున్నారని అదేవిదంగా సర్వే నెంబర్ 20-1 లో ఆయకట్టు దారులను ఓటర్ జాబితాలో చేర్చలేదని, అలాగే సర్వేనెంబర్ 34,35 లకు సంబంధించి ఆయకట్టు దారులు జాబితాలో లేరని తెలిపారు. అదేవిదంగా పోలేం అమ్మేసిన వారి పేర్లు ఓటర్ జాబితాలో ఉన్నాయని వీటికి సంబంధించి పొలం అమ్మేసిన రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్ రెవిన్యూ వారికి అందచేసిన ఉన్నామని చెప్పారు. కొందరు చనిపోయిన వారు వున్నారని వారి స్థానంలో వారి వారసులకు ఓటు హక్కు కల్పించాలని దానికి సంబంధించిన అన్ని ధ్రువ పత్రాలు అందచేసిన ఉన్నామని గుర్తు చేశారు .కానీ ఇంత వరకు రెవిన్యూ వారు ఏమిచర్యలు తీసుకున్నది తెలియచేయకుండా గొప్యత పాటిస్తున్నారని అలాగే నీటిపారుదల శాఖ వారిని అడిగినా ఓటర్ జాబితా ఇవ్వట్లేదని కావున జిల్లా కలెక్టర్ వెంటనే ఈ విషయంలో చొరవచూపు బోగోలు చెరువు ఓటర్ జాబితా లో జరిగిన అవకతవకల పై చర్యలు తీసుకొని రెండు రోజులు లోపు ఓటర్ జాబితాని పబ్లిష్ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు నిశపక్షపాతంగా, పరదర్శకంగా జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# చిప్పగిరి మండలం ఎంఇఓ-2గా శ్రీనివాసరెడ్డి

**ఏపీ స్టేట్ బ్యూరో నవంబర్ 25 సూర్య న్యూస్ :** కర్నూలు జిల్లా చిప్పగిరి మండల విద్యాశాఖ అధికారి-2 శ్రీనివాస్ రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా మండలంలోని ప్రైవేట్ పాఠశాలలైన హాజీ మలాంగ్ బాబా కరస్పాండెంట్



బాబా,భంభం బాబా ప్రధానో పాధ్యాయుడు షర్మాస్, విజయ విఠల ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రమో హన్ మరియు ఎంఆర్సి కార్యా లయ సిబ్బంది ఆయనకు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుకు చదువు యొక్క విలువను ఉపాధ్యాయులందరూ తెలియజేయాలన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వన్ నేషన్ వన్ ఐడి అనే నినాదంతో విద్యార్థులకు అఫార్ ఐడీలను ఇస్తుందన్నారు. మండలంలోని ప్రతి ఒక్క పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ప్రతి ఒక్కరూ కూడ విద్యార్థుల అపార్ నమోదు ప్రక్రియను తొందరగా పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కార్యాలయ సిబ్బంది శ్రీనివాసులు, నెట్టికల్లు లు పాల్గొన్నారు.

# కుల వివక్ష లేని సమాజాన్ని నిర్మిద్దాం

**మండల అధికారులు**

**ఏపీ స్టేట్ బ్యూరో నవంబర్ 25 సూర్య న్యూస్**






ప్రజలలో అసమానతలు తొలిగినప్పుడే కుల వివక్షత లేని సమాజాన్ని ఏర్పాటు చేయగలమని ఎంపీడీవో అల్లా బకాష్, తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్, ఈఓఆర్డి బాలన్న, విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి,ఏపీఎం నాగార్జున అన్నారు. సోమవారం మండల కార్యాలయంలో డిఆర్డిఏ సెర్ప్ ఆదేశాల మేరకు జెండర్ ఆధారత హింసకు వ్యతిరేకంగా జాతీయ ప్రచారం కార్యక్రమంలో భాగంగా మండల అధికారులంతా కూడా వివక్షతను రూపుమాపాలని మండల కార్యాలయంలో మండల అధికారులందరూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ లను, స్త్రీలను కించపరిచే విధంగా ఏ ఒక్కరు మాట్లాడిన నేరమన్నారు. ప్రజలందరూ కూడా అసమానతలు లేని సమాజం నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రసూన, హౌసింగ్ అధికారి భవ్య, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, అస్పిరేషనల్ అధికారి లక్ష్మీనరసింహ పంచాయతీ కార్యదర్శులు జయరాం నాయక్, సురేంద్ర, నరసింహులు, ప్రమీల వెలుగు సిసి లక్ష్మన్న, శ్రీనివాసులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.


## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ట్రైనింగ్ సెంటర్ లను నిర్వహిస్తున్న


# ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలి

**: బిజెపి నాయకులు డిమాండ్**

**పత్తికొండ నవంబర్ 25సూర్య న్యూస్** కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి సాంప్రదాయ నైపుణ్యం కలిగిన







వారికి కుల వృత్తుల ద్వారా, వారి చేతి వృత్తుల ద్వారా నైపుణ్యాన్ని పెంచే దిశగా తోడ్పాటు అందించాలనే సంకల్పంతో పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ఏర్పాటు చేస్తే దీనికి బిందంగా పట్టణంలో శిక్షణ ట్రైనింగ్ సెంటర్ల నిర్వాహకులు నామమాత్రంగా శిక్షణ ఇస్తున్నారని కాబట్టి వెంటనే ఈ సెంటర్ల నిర్వహణకులపై అధికారులు చర్యలు తీసుకోవాలని బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ గోవర్ధన్ నాయుడు, బిజెపి జిల్లా కార్యదర్శి హొసూరు బ్రహ్మయ్య, బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు రామాంజనేయులు, బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ దండి మల్లికార్జున, పూనా మల్లికార్జున, కరణం నరేష్ లు డిమాండ్ చేశారు. సోమవారం పత్తికొండల పట్టణంలో నిర్వహిస్తున్న 4 సెంటర్లను బిజెపి నాయకులు పరిశీలించారు, అనంతరం ఆర్డీవో కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన పీఎం విశ్వకర్మ నైపుణ్యాభివృద్ధి పథకాన్ని ఏజెన్సీలకు అప్పగిస్తే వారు పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.18 రకాల చేతివృత్తుల వారిని ప్రోత్సహించేందుకు ప్రధానమంత్రి విశ్వకర్మ మోజన పథకం ప్రవేశపెట్టిందన్నారు. పత్తికొండ పట్టణంలో 4 శిక్షణ సెంటర్లును ఏర్పాటు చేశారని లబ్దిదారులకు ట్రైనింగ్ సమయంలో 7 రోజులు పాటు శిక్షణ ఇచ్చి వీరికి రోజుకు 500 రూపాయలు స్టైపండు, భోజన వసతి సదుపాయాలు కల్పించాలి కానీ ఇందుకు భిన్నంగా ఈ పథకాన్ని నిర్వహిస్తున్న ఏజెన్సీలు నామ మాత్రంగా శిక్షణ పేరుతో సెంటర్లలో కాళీ కుర్చీలు దర్శనమిచ్చాయని, శిక్షణ సమయంలో కనీస సౌకర్యాలు కూడా లేవన్నారు. ఐకెపి భవన్ వెలుగు కార్యాలయంలో శిక్షణ ఏర్పాటు చేసిన నిర్వాహకులు ఒక్కొక్క లబ్ధిదారులతో 150 రూపాయలు వసూళ్లు చేస్తున్నారన్నారు. శిక్షణ ఇచ్చేందుకు ట్రైనర్లు కూడా లేరన్నారు. హాజరు వేసుకోవడం తప్ప అక్కడ ఎటువంటి శిక్షణ ఇవ్వడం లేదని వారు వాపోయారు. పీఎం విశ్వకర్మ పథకానికి తూట్లు పొడుస్తున్నారని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ట్రైనింగ్ సెంటర్లను ఐకెపి కార్యాలయం, వైష్ణవి ప్రైవేట్ కళాశాల ,వెంకట సాయి డిగ్రీ కళాశాల, అభ్యుదయ మహిళ కళాశాలలో సెంటర్లను నిర్వహిస్తున్నారన్నారు. ఇష్టారాజ్యంగా ఈ పథకాన్ని నిర్వహిస్తున్న ఏజెన్సీల నిర్వాహకులపై సమగ్ర విచారణ జరిపి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బిజెపి కిషన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గోరంట్ల, ఏవి నాయుడు, జై భీమ్ యువత ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆవుల సోమన్న తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### ఐలాజ్ రాష్ట్ర మహాసభను...

# విజయవంతం చేయండి

**కాకినాడ బ్యూరో నవంబర్ 25 సూర్య న్యూస్ :** ఆలిండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ ఐలాజ్ మొదటి రాష్ట్ర మహాసభ 2024,డిసెంబర్ 8 తేదీన కాకినాడ జిల్లా





అన్నవరం, శేషాద్రి సదన్ లోజరుగుతుంది. దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదుల ప్రయోజనాలు కాపాడడంలోనూ ప్రజల హక్కులను కాపాడడం లోనూ ఐలాజ్ ముందుంటుంది. కోర్టులలో ప్రాక్టీసు చేస్తున్న న్యాయవాదులకు సౌకర్యాలు-ప్రయోజనాలు కల్పించాలని న్యాయవాదులకు రక్షణ చట్టం తీసుకురావాలని న్యాయవిద్య చదువుతున్న విద్యార్థులకి కనీస వసతులు కల్పించాలని మానవ హక్కుల కోసం- పౌర హక్కుల కోసం పోరాడే న్యాయవాదులపై ప్రభుత్వాలు నిరంకుశ నల్ల చట్టాలు ప్రయోగించడాన్ని ఆపాలని న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఐలాజ్ పిలుపునిస్తోంది . 60 సంవత్సరాలు పైబడిన న్యాయవాదులకు ప్రతీనెలా పెన్షన్ ఇవ్వాలని జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ ఇవ్వాలని మహిళా న్యాయవాదులకు సరైన సదుపాయాలు కల్పించాలని వారిపట్ల వివక్ష చూపకూడదని బార్ కౌన్సిల్ బార్ అసోసియేషన్లలో మహిళలకు సరైన ప్రాతినిధ్యం వుండాలని డిమాండ్ చేస్తుంది. ఈ క్రమంలోనే ఐలాజ్ తన మొదటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహాసభలను కాకినాడ జిల్లా అన్నవరం శ్రీ శేషాద్రి సదన్ లో 8. 12. 2024 ఆదివారం వ తేదీన జరుపుకుంటుంది.ఈ రాష్ట్ర మహాసభకు ముఖ్య అతిథిగా ఐలాజ్ జాతీయ ప్రధాన కార్యదర్శి క్లిఫ్టన్ డి.రోజారియో హాజరవుతున్నారు.న్యాయ వాదుల ప్రయోజనాలను కాపాడడంలో అలుపెరుగని పోరాటం చేస్తున్న ఐలాజ్ రాష్ట్ర మహాసభలో న్యాయవాదులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ ఈరోజు కాకినాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేసి మహాసభ విజయవంతానికి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముత్తింటి విశ్వేశ్వరరావు, కార్యదర్శి చెక్క శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ శంకర్ శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు బచ్చు రాజేష్, సయ్యద్ సాలార్,జె. వెంకటేశ్వర్లు, పి. కమల, రాగాలఉమామహేశ్వరరావు ఎన్. వీరభద్రరావు,ఐలాజ్ కన్వీనర్ బుగత శివ, సభ్యులు జోగాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ గుంత రామలింగేశ్వర స్వామి దేవాలయం లో

# అంగరంగ వైభవంగా అన్నదాన కార్యక్రమం

**గుంతకల్లు నవంబర్ 25 సూర్య న్యూస్ :** కార్తీకమాసం అనగానే హిందూ సంప్రదాయం ప్రకారం శివుడు, శ్రీ మహావిష్ణువులు ఇద్దరికీ ఈ మాసం ప్రీతికరమైన మాసంగా



భావిస్తారు. కార్తీకమాసం న కార్తికసమో మాసో న కృతేన సమం యుగమ్,న వేదసదృశం శాస్త్రం న తీర్థం గంగయా సమమ్ వేదములలో శాస్త్రములకు సమానమైనది కార్తీకమాసం, సత్యయుగ ములో సమానమైన యుగమేది లేదు అన్నట్లు పురాణాలలో ఉందని ఆలయం అర్చకులు తెలుపుతున్నారు.పరమేశ్వరుడికి ప్రీతికరమైన కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో యాగంటి ఉమామహేశ్వర స్వామి, మహానంది క్షేత్రంలోని నందిశ్వర స్వామి క్షేత్రాలకు భక్తులు వేకువజాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.గుంతకల్లు పాత గుత్తి రోడ్ నందు వెలసిన శ్రీ గుంత రామలింగేశ్వర స్వామి దేవాలయం లో కార్తీకమాసం చివరి సోమవారం రోజున అంగరంగ వైభవంగా అన్నదానం కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి టౌన్ లో గల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అరికేరి తిప్పన్న, ఉపాధ్యక్షులు పవన్ కుమార్, కార్యదర్శి వి ఈరన్న, సంయుక్త కార్యదర్శి కురుగోడు ప్రసాద్, సన్ ఈరన్న, గౌరవ సభ్యులు ఆర్ ఏం పి ఈరన్న, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

### పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి

# సంక్షేమ ఫలాలు అందుతాయి

**టిడిపి నాయకులు మేకల రవి యాదవ్**



**ఏపీ స్టేట్ బ్యూరో నవంబర్ 25 సూర్య న్యూస్** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని కర్నూలు జిల్లా తెలుగు యువత మాజీ అధ్యక్షులు మేకల రవి యాదవ్ తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తుందని, కనుక అర్హులైన లబ్ధిదారులు ఎవరూ కూడా సంక్షేమ పథకాలు పొందడం కోసం దళారులను ఆశ్రయించవద్దని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇల్లు లేని వారందరికీ కూడా ఇల్లు నిర్మించుకోవడానికి అధిక మొత్తంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా, కేంద్ర ప్రభుత్వం వాటాను పెంచి ఇవ్వటానికి సిద్ధమైందన్నారు.ఈ నేపథ్యంలో ఏ ఒక్కరు కూడా దళారుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని లబ్ధిదారులను కోరుతున్నామన్నారు. కొత్త సంవత్సరంలో కొత్త పింఛన్ లను ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అర్హులైన వారు వాటికి కావలసిన పత్రాలను ఇవ్వడానికి లబ్ధిదారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ వీరభద్ర గౌడ్ సహకారంతో మండలంలోని అనేక గ్రామాలలో డ్రైనేజీ తో కూడిన సిసి రోడ్డు నిర్మాణాలు చేపట్టామని, అదేవిధంగా గ్రామాల అభివృద్ధి కోసం, గ్రామాలలో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును వేగంగా నిర్వహిస్తున్నామన్నారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ తోనే సాధ్యమన్నారు.

## మొక్కజొన్నలో పురుగుల నివారణకు సూచనలు

**గుంతకల్లు నవంబర్ 25 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని దంచర్ల గ్రామంలో రైతులు సాగు చేసిన మొక్కజొన్న పంటను సోమవారం కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త





చెంద్రాయుడు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్క జొన్న పంటకు కత్తెర పురుగు, శనగ పచ్చ పురుగు సుడులు చుట్టుకొని ఉండటాన్ని గమనించారు. కత్తెర పురుగు, శనగ పచ్చ పురుగుల నివారణ చర్య గా ఎకరాకు ఏమమెక్టిన్ బెంజోయేట్ 80 గ్రాములు, ఎకరాకు నోవాల్యూరన్ 200ఎంఎల్ /, కలిపి పిచికారి చేయడం వల్ల నివారించవచ్చు నన్నారు. కానీ సుడులు చుట్టుకొని ఉండటం అనేది పురుగు , తెగులు కాదు.. మోతాదుకు మించి సుడులలో పిచికారి చేయడం వల్ల అది సుడులు సుడులు గా చుట్టుకోవడం జరిగింది. అని రైతులకు తెలియజేశారు.అలాగే మొక్కజొన్నకు ఆశించే పురుగు , తెగుళు ,, గడ్డి మందులు వాడకం పై రైతు ల కు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో ఉరవకొండ వ్యవసాయ సబ్ డివిజన్ ఏడిఏ పద్మజ, గుంతకల్లు మండల వ్యవసాయ అధికారిణి కె.స్వాతి,వీఏఏ అఖిల్,బ్రహ్మ ,రైతులు మల్లికార్జున రెడ్డి,వేంకటేశ్వర రెడ్డి, నాగభూషణ రెడ్డి,సూర్యనారాయణ,శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పసుపునకు బ్రాండింగ్ తీసుకొచ్చేందుకు ప్రత్యేక చర్యలు

**జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్**

**పాడేరు నవంబర్ 25 సూర్య న్యూస్:**










జిల్లాలో పండిస్తున్న కాఫీ మాదిరిగానే పసుపునకు ప్రత్యేక బ్రాండింగ్ తీసుకొచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశించారు. ఉద్యానశాఖ మరియు డిజిటల్ గ్రీన్ సంస్థల ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాల సుస్థిర సాధికారత కోసం కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన సాంకేతిక శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో పండించే పసుపులో ఔషధ గుణాలున్నాయని, వాటి శాతాన్ని లెక్కించి అమ్మకాలు చేస్తే రైతులు అధిక ధర పొందేందుకు వీలుంటుందన్నారు. దీనిపై రైతు ఉత్పత్తిదారుల సంఘాలు రైతులకు ప్రత్యేక అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా డిజిటల్ గ్రీన్ సంస్థ రాబోయే రెండు సంవత్సరాల్లో అరకు, పాడేరు, జీ. మాడుగుల మండలాల్లోని 5వేల మంది పసుపు రైతులకు సాగులో సలహాలు, సూచనలు అందించేందుకు నిర్ణయించడం అభినందనీయమన్నారు. ఈ అవకాశాన్ని రైతులంతా వినియోగించుకునే విధంగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేయాలని అన్నారు. గిరిజన రైతులు సాగు చేస్తున్న పసుపులో కర్కుమిన్ పెంచడానికి కృషి చేయాలని చెప్పారు. పసుపులో నాణ్యతల పెరిగితే రైతులకు గిట్టుబాటు ధర అందుతుందన్నారు. ఉద్యానశాఖ జిల్లా అధికారి రమేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో కాఫీ, మిరియాలు, పసుపు పండిస్తున్నారు. 80 శాతం ఇదే పంటపై ఆధాయపడి జీవిస్తున్నారన్నారు. లక్షా50వేల ఎకరాల్లోకాఫీ, 75 వేల ఎకరాల్లో మిరియాలు, 25వేల ఎకరాల్లో పసుపు పండిస్తున్నారన్నారు. ఇప్పటికే కాఫీ, మిరియాల సాగును పెంచడంతో పాటు మార్కెటింగ్ చేసేందుకు ప్రత్యేక నెట్ వర్క్ ఉందన్నారు. ఇదే తరహాలో ఔషద గుణాలు కలిగిన నాణ్యమైన పసుపు ఏజెన్సీలో పండుతున్నా.. దానికి ప్రత్యేకమైన నెట్ వర్క్, మార్కెటింగ్ సదుపాయాల్లేక రైతులు ధర విషయంలో నష్టపోతున్నార న్నారు. అయితే ఈ ఔషధ గుణాల శాతాన్ని లెక్కించి, బయ్యర్లు లబ్ధిపొందుతున్నాయన్నారు. ఈ విషయాన్ని గుర్తించిన డిజిటల్ గ్రీన్ సంస్థ పసుపు పంటకు నెట్ వర్క్ తీసుకొచ్చేందుకు ముందుకొచ్చిందన్నారు. జిల్లాలోని మూడు మండలాల్లో ఐదు వేల మంది రైతులకు సంబంధించి పదివేల ఎకరాల్లో సాగు నుంచి మార్కెటింగ్ వరకు సలహాలు, సూచనలు చేసేందుకు నిర్ణయించిందన్నారు. ఏ పద్ధతుల్లో పండిస్తే ఔషధ గుణాల శాతం పెరుగుతుందనే దానిపై డిజిటల్ గ్రీన్ సంస్థ ప్రత్యేక వీడియోలను రూపొందించిందని చెప్పారు. విత్తన స్థాయి నుంచి మార్కెటింగ్ వరకు చేపట్టే పనులు ఈ వీడియోల్లో రూపొందించడం జరిగిందన్నారు. డిజిటల్ గ్రీన్ రాష్ట్ర ప్రతినిధి నరేంద్ర మాట్లాడుతూ రైతులకు అవసరమైన వ్యవసాయ కార్యక్రమాలు ఈ సంస్థ ద్వారా చేపడుతున్నామన్నారు. ప్రధానంగా మిరప, టమోటా, వేరుశెనగతో పాటు పసుపు పంటలపై సంస్థ పనిచేస్తోందన్నారు. భూసారం నుంచి మార్కెట్ స్థాయి వరకు వివిధ దశల్లో అవసరమైన సలహాలు, సూచనలను ఈ సంస్థ అందజేస్తుందన్నారు. ఈ పంటకు సంబంధించి 12 వీడియోలను రూపొందించామన్నారు. దాదాపుగా సంస్థ తరుపున సాగులో పదివేల వరకు వీడియోలు రూపొందించినట్టు ఆయన వివరించారు. దీంతో పాటు పాటు రైతులకు పలు రకాలైన శిక్షణా కార్యక్రమాలను నిర్వహించినట్టు నరేంద్ర పేర్కొన్నారు. వాతావరణం, మార్కెట్ ధరలు, వ్యవసాయ సలహాలు, లోపాలను భర్తీ చేసే సూచనలు, చీడపీడలు ఫొటోతీసి, సమాచారం తెలుసుకోవచ్చన్నారు. ఈ మిర్చా 2.0 ప్రాజెక్టు ద్వారా దీనిని క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్నట్టు నరేంద్ర వివరించారు. కార్యక్రమం ప్రారంభంలో పసుపులో ఔషధ గుణాలు తెలిపే విధానాన్ని, మట్టి నమూనాలతో భూసారాన్ని లెక్కించడాన్ని కలెక్టర్ దినేష్ కుమార్ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సాలువ కప్పి సన్మానించారు. ఆ తర్వాత జిల్లా ఉద్యానవనాధికారి రమేష్ కుమార్ రావు, స్పైసెస్ బోర్డ్ అధికారి కళ్యాణి, డిజిటల్ గ్రీన్ ట్రస్ట్ హెడ్ నరేంద్ర , కాఫీ బోర్డు అధికారి రమేష్, గిరిజన రైతులు పాంగి కోగేశ్వరరావు, దిప్పల దేవి ఎఫ్ పి ఓ ప్రతినిధి రాజేష్ లను సాలువల కప్పి జిల్లా కలెక్టర్ సన్మానించారు. ముందుగా జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి నందు, రైతు సాధికార సంస్థ జిల్లా మేనేజరు భాస్కరావు, డీఆర్డీఏ జిల్లా అధికారి మురళి, జిల్లా డాట్ సెంటర్ డాక్టర్ ప్రదీప్ కుమార్, స్పసెస్ బోర్డు సీనియర్ ఫీల్డ్ అధికారి కల్యాణి, డిజిటల్ గ్రీన్ సంస్థ ప్రతినిధులు శ్రీకాంత్, సురేంద్ర, ఉద్యానశాఖ మండలస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి ఆపార్ కార్డు ఉండేలా చర్యలు

**ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్**

**పాడేరు నవంబరు 25 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అపార్ నంబర్లపై ప్రత్యేక దృష్టి పెట్టిందని ప్రతి గిరిజన విద్యార్థికి ఆపార్ నంబర్ ఉండేలా చర్యలు చేపట్టాలనిఐటిడిఏ





ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ కార్యాలయం సమావేశ మందిరంలో 11 మండలాల ఏ టి డబ్ల్యూఓలు , ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తో అపార్ నెంబర్ల ఏర్పాటుపై సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆధార్ నెంబర్ లో ఉన్న పుట్టిన తేదీ, పాఠశాలల్లో రికార్డుల్లో ఉన్న పుట్టిన తేదీని ఒకే విధంగా ఉండేలా సవరణలు చేయాలని చెప్పారు. పాడేరు ఐటిడిఏ పరిధిలో 27 వేల మంది విద్యార్థులకు అపార్ట్ నెంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ల జారిలో ఉన్న సమస్యలను తాసిల్దార్ లో దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించాలని చెప్పారు. గతంలో తాను సబ్ కలెక్టర్గా ఉన్న సమయంలో 2%శీ%వేల మంది గిరిజన విద్యార్థులకు డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్లు జారీస్ చేశామని చెప్పారు. పాఠశాల రికార్డుల్లో పుట్టినిల్లు తేదీలను సవరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు ఎల్.రజని,11మండలాల సహాయ గిరిజన సంక్షేమ అధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### చిలకలడోన్ లో కాంట్రాక్ట్ యాజమాన్యంపై

# చర్యలు తీసుకోవాలి

**ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్, డిమాండ్**





**మంత్రాలయం నవంబర్ 25 సూర్య న్యూస్** మండల పరిధిలోని చిలకలడోన్ గ్రామ సీసీ రోడ్ల కాంట్రాక్ట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి రోడ్లు పూర్తి వేయకుండా సగం వేసి సగం మధ్యలో వదిలేయడం ఏంటిని గ్రామ ప్రజలు ఆవేదన తెలుసుకొని అధికారులు తక్షణమే చర్యలు తీసుకోని సీసీ రోడ్లు వేయాలని డిమాండ్ చేశారు. అలాగే తూతూ మంత్రాంగా సగం సగం రోడ్లు వేసేసిన రోడ్లుకు వేసే కాంట్రాక్టు లకు బిల్లులు వేయరాదని, అలాగే కాంట్రాక్టు లైసెన్స్ కూడా రద్దు చేయాలనీ తెలిపారు. పూర్తి సీసీ రోడ్లు వేసిన కాంట్రాక్టులకు మాత్రమే సీసీ రోడ్డు బిల్లులు వేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంతోషమ్మ, ఏమిలమ్మ, సుశీలమ్మ, సునందమ్మ, సత్యవేదమ్మ, శాంతిమ్మ, సుశీలమ్మ, మరియమ్మ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మేలు రకం నువ్వుల విత్తనాలు రైతులకు అందజేత

**జగ్గయ్యపేట నవంబర్ 25 సూర్యన్యూస్** డా కె ఏల్ రావు కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే),గరికపాడు ఆధ్వర్యంలో నందిగామ మండలంలోని పల్లగిరి గ్రామంలో జాతీయ ఆహార భద్రత పథకం ద్వారా




నడుప బడుతున్న 'సామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాలు' పథకంలో భాగంగా నువ్వుల లో అధిక దిగుబడి నిచ్చే రకాలు అయిన వైఎల్ఎం - 66(శారదా) రకంను సోమవారం రైతులకు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు సమన్వకర్త డా కె అచ్చుతా రాజు మాట్లాడుతూ అపరాలు మరియు నూనె గింజలు అధిక దిగుబడి నిచ్చే రకాలను ప్రాచుర్యంలోకి తేవడం, అధిక దిగుబడి సాధిచటం లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లగిరి గ్రామ రైతులు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### 68వ జాతీయస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 19 వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు

# ఎంపిక అయిన క్రీడాకారులు

**రాష్ట్రస్థాయి జూడో పోటీ లో పథకాలు సాధించిన క్రీడాకారులను అభినందించిన జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య**

**కర్నూలు నవంబర్ 25 సూర్య న్యూస్ :** ఢిల్లీలో జరిగే 68 వ జాతీయస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 19 వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులను మరియు 68 రాష్ట్రస్థాయి Sgf u 19 జూడో పోటీలో పథకాలు సాధించిన క్రీడాకారులను జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య అభినందించారు. సోమవారం సునయన ఆడిటోరియంలో నవంబర్ 16 నుంచి 18 వరకు గుడివాడలో జరిగిన 68 వ రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 19 వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో మరియు ఈనెల 23 నుంచి 24 రేణిగుంటలో జరిగే 68 రాష్ట్రస్థాయి %ూ+ఖీ% అండర్ 19 జూడో పోటీలలో పాల్గొని మెడల్స్ సాధించిన క్రీడాకారులను జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య అభినందించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 16 నుంచి 18 వరకు గుడివాడలో జరిగిన 68 వ రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 19 వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొని పథకాలు సాధించినఎం పుష్పాంజలి 76 కేజీల విభాగంలో స్వర్ణ




పథకం,బి నవీన్ o102 కేజీల విభాగంలో స్వర్ణ పథకం,ఎన్ లోహిత 87 కేజీల విభాగంలో కాంస్య పథకం, బి శేషు 102 కేజీల భాగంలో కాంస్య పతకాలను, అదేవిధంగాఈనెల 23 నుంచి 24 రేణిగుంటలో జరిగే 68వ రాష్ట్రస్థాయి %ూ+ఖీ% అండర్ 19 జూడో పోటీలలోఆర్ ఇసాక్ 73 కేజీల భాగంలో వెండి పథకం,బి.శేషుం90 కేజీల విభాగంలో కాశ్య పథకం లను సాధించిన క్రీడాకారులను అభినందించారు.డిసెంబర్ నెల రెండో వారంలో ఢిల్లీ లో జరిగే 68 వ జాతీయస్థాయి %ూ+ఖీ% అండర్ 19 వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొననున్నారని ఈ పోటీలలో కూడా పథకాలను సాధించి మన జిల్లాకు మంచి పేరు తేవాలని క్రీడాకారులను జాయింట్ కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో డిఎస్డివో భూపతి డివిఈఓ పరమేశ్వర్ రెడ్డి, క్రీడల కోచ్ లు యూసుఫ్, చంద్రశేఖర్, మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం 26 నవంబర్, 2024

### మాజీ ఎంపీ నిమ్మల కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

# తెలుగు దేశం నాయకులు

**గోరంట్ల నవంబర్ 25 సూర్య న్యూస్** హిందూపురం మాజీ పార్లమెంటు సభ్యులు,మాజీ మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మల కిష్టప్పకి గోరంట్ల



తెలుగుదేశం నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం మాజీ ఎంపీ స్వగృహంలో బర్త్డే కేకును కట్ చేసి ఆయనకు తినిపించి దృశ్యాలతో సన్మానించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప పై భగవంతుని ఆశీస్సులు ఉండాలని ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని తెలుగుదేశం నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్,జిల్లా మైనార్టీ కార్యదర్శి అజంతుల్లా, సయ్యద్ జైనులా,టవల్ నరసింహులు,కమలవండ్లపల్లి శ్రీనివాసులు,డీలర్ వేణుగోపాల్,తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలు తనిఖీ

**పామిడి నవంబర్ 25 సూర్య న్యూస్** పట్టణంలో అంబేద్కర్ సర్కిల్ నందు సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టి వాహనాదారులకు డ్రైవింగ్



లైసెన్స్ ఇన్సూరెన్స్ బండికి వాహనాలకు సంబంధించిన పత్రాలన్నీ కచ్చితంగా ఉంటేనే వాహనాలు నడపవలెను లేకపోతే ఏవైనా పత్రాలు లేనిచో ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు అపరాధ రుసుము కచ్చితంగా చెల్లించాల్సిందే వీటితోపాటు వాహనాలకు ఏవైనా నెంబర్ ప్లేట్లు డ్రైవింగ్ లైసెన్స్ సరిగ్గా లేకపోతే కచ్చితంగా ఎంతటి వారిలో ఉపేక్షించపోమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాలువ పూడిక తీత పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే తాతయ్య



**జగ్గయ్యపేట నవంబర్ 25 సూర్యన్యూస్** నియోజకవర్గంలోని వత్సవాయి మండలం, గోపినేనిపాలెం గ్రామంలో పెనుగంచిప్రోలు మేజర్ కాలువలో పూడికతీత పనులను సోమవారం స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వేగినేటి గోపాలకృష్ణ, కర్ల నాగేశ్వరరావు, కామినేని కిషోర్,అలసకాని నవీన్, మన్నే నారాయణరావు, బొల్లం పురుషోత్తం,జిల్లేపల్లి సుధీర్ బాబు, బేతోలు, పథకమూడి రంగయ్య, మన్నె నారాయణ (మిల్క్),నరేష్ మరియు రైతు నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులను ఆశ్రయించిన ప్రేమ జంట

**దుత్తలూరు నవంబర్ 25సూర్య న్యూస్** ప్రేమ వివాహం చేసుకుని రక్షణ కల్పించాలని నూతన వధూవరులు ఆదివారం ఉదయగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ ను ఆశ్రయించారు.



దుత్తలూరు మండలం నాయుడు పల్లి పంచాయతీ లోని ఎస్సీ కాలనీ కి చెందిన నల్లిపోగు షాలినీ (19) అదే ఎస్సీ కాలనీ కి చెందిన మున్నంగి జాషువా (26) ఈ ఇద్దరు నాలుగు సంవత్సరాలుగా ప్రేమించుకు న్నారు. ఇద్దరి కులాలు ఒకటే కావడంతో పెద్దలు అంగీకరించరని తెలిసి వివాహం చేసుకున్నారు. అనంతరం ఆదివారం ఉదయగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆశ్రయించారు . అనంతరం దుత్తలూరు ఎస్సై ఆదిలక్ష్మి సెలవులో ఉండడంతో వరికుంటపాడు పోలీస్ స్టేషన్ కు రెఫర్ చేయగా వరికుంటపాడు పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మాయి షాలిని మాట్లాడుతూ , వివాహం చేసుకున్న మా ఇద్దరికీ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల నుంచి ప్రమాదం ఏర్పడకుండా ముందస్తుగా పోలీసులను ఆశ్రయించామన్నారు.

### మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వేడుకాపుర ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# చింత కృష్ణమూర్తికి అంత్యక్రియలు

**ఆ నలుగురు పాత్ర పోషిస్తున్న ఫౌండేషన్ సభ్యులు**

**యాడికి నవంబర్ 25 సూర్య న్యూస్** : మండల కేంద్రంలోని లాలెప్ప కాలనీలో నివాసం ఉంటున్న చింతా కృష్ణమూర్తి (63) అనారోగ్యంతో సోమవారం మృతి చెందడం జరిగింది.







మృతుడికి ముగ్గురు కూతుర్లే ఉండడం చేత మోయడానికి మన షులు అవసరం అయ్యి యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ మరియు వేడుకాపుర ఫౌండేషన్ సభ్యులను సంప్రదించడం జరిగింది. విషయం తెలిసిన వెంటనే ఫౌండేషన్ సభ్యులు వెళ్లి చింతా కృష్ణమూర్తి అంత్యక్రియలను పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాడే మోయడం మొదలుపెట్టే ముందు ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ మనిషి చివరి మజిలీ అయిన ఈ కార్యక్రమానికి ఎవరు పాడేమోసిన ఏమీ కాదని కూతుళ్ళైన, అల్లుళ్లయిన పాడే మోయవచ్చని అలా మోయడం వల్ల ఎటువంటి ఇబ్బందులు ఎదురుకావని ఇప్పటివరకు మా ఫౌండేషన్ ద్వారా దాదాపు 50 అంతిమ కార్యక్రమాలు చేశామని, ఎవరికీ ఎటువంటి ఇబ్బంది ఎదురు కాలేదని సభ్యులు చెప్పిన మాటలు విని చింతా కృష్ణమూర్తి కూతుళ్ళు కాలూరి మీనా, పూట్లూరు రాజేశ్వరి, చౌడం లత మరియు అల్లుళ్ళు పుట్లూరు చంద్రశేఖర్, కాలూరి గోవర్ధన్, వరుసకు కోడుకు అయిన బండారు సోమశేఖర్ పాడే మోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు మరియు వేడుకాపుర ఫౌండేషన్ సభ్యులు బండారు బాలకృష్ణ, ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, బడిగించల వేణు,మెటికల చెన్నయ్య, పర్లపాటి మహేంద్ర, సాయివరపు నాగరాజు, సాకరే శంకరప్ప, గాంధీజీ స్కూల్ రామ మోహన్, పోలిశెట్టి రామాంజనేయులు పాల్గొనడం జరిగింది.

# శ్రీశైలంలో శాస్త్రోక్తంగా సామూహిక కేదారగౌరీవ్రతాలు

**ధర్మప్రచారంలో భాగంగా ఉచిత కేదారగౌరీవ్రతాలు...సామూహిక కేదారగౌరీవ్రతంలో ప్రత్యేకంగా చెంచు గిరిజనులకు అవకాశం**

**రెండు విడతలుగా సామూహిక కేదారగౌరీవ్రతములు...సామూహిక కేదారగౌరీవ్రతంలో పాల్గొన్న దాదాపు 1300 మందికిపైగా భక్తులు**

**వ్రతములో పాల్గొన్న వారందరికీ రవికవస్త్రం, వృక్షప్రసాదం, పుస్తక ప్రసాదాల అందజేత**

**వ్రతాన్ని జరిపించుకున్న వారందరికీ శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం మరియు అన్నప్రసాదాల ఏర్పాట్లు**

**శ్రీశైలం(దేవస్థానం) నవంబర్ 25 సూర్య న్యూస్** : దేవస్థానం కార్తీక నాల్గవ సోమవారమైన సోమవారం రోజున దేవస్థానం ఉచిత కేదారగౌరీ వ్రతాలను నిర్వహించింది. ఆలయ ప్రాంగణములోని అక్కమహాదేవి అలంకారమండపంలో



జరిగిన ఈ కేదారగౌరీవ్రతాలు రెండు విడతలుగా అనగా ఉదయం గం. 7.30లకు మరియు గం. 9.30లకు నిర్వహించడం జరిగింది. సోమవారం జరిపించబడిన ఈ సామూహిక కేదారగౌరీ వ్రతాలకు చెంచు గిరిజన భక్తులను ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది. వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 376 మంది చెంచు భక్తులు ఈ వ్రతాన్ని జరిపించుకున్నారు. అదేవిధంగా దాదాపు 960 మంది ఇతరులు కూడా వ్రతాన్ని నిర్వహించుకోవడం జరిగింది. కార్యక్రమములో దేవస్థానంఉపకార్యనిర్వహణాధికారి ఆర్. రమణమ్మ, సహాయ కమీషనర్ ఈ. చంద్రశేఖరరెడ్డి, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.అదేవిధంగా పలువురు ఐ.టి.డి.ఏ అధికారులు, సిబ్బంది కూడా పాల్గొనడం జరిగింది.కాగా స్థానిక చెంచు గిరిజనులతో పాటు నంద్యాల జిల్లాలోని ఆత్మకూరు, కొత్తపల్లి, బండి ఆత్మకూరు, ఆళ్ళగడ్డ, పల్నాడు జిల్లాలోని మాచర్ల, వెల్దుర్తి, దుర్గి, ప్రకాశం జిల్లాలోని దోర్నాల, చింతల, మర్రిపాలెం, చిలకచెర్లగూడెం,



బండంబావి తదితర ప్రాంతాల నుంచి వచ్చిన చెంచు భక్తులు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.చెంచు భక్తులను ఎంపిక చేయడములో స్థానిక గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) అధికారులు పూర్తి సహాయ సహకారాలను అందజేసారు.ఈ వ్రతాలకుకావలసినపూజాద్రవ్యాలనన్నింటినీ దేవస్థానమే సమకూర్చింది. వ్రతకార్యక్రమంలో పాల్గొనే భక్తుల కోసం వేరు వేరుగా కలశాలను నెలకొల్పి శాస్త్రోక్తంగా ఈ వ్రతం జరిపించబడింది. సంప్రదాయబద్ధంగా జరిగిన ఈ వ్రతంలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజనిర్వహించబడింది.తరువాత వేదికపై వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి. అనంతరం కేదార గౌరీ వ్రతంలో భాగంగా భక్తులందరిచేత విడివిడిగా కలశస్థాపన చేయించడం జరిగింది. వ్రతకల్పపూర్వకంగా పూజాదికాలు జరిపించబడ్డాయి.అనంతరం ఆలయ అర్చకులు వ్రతకథను పఠించి వ్రతమహిమా విశేషాలను భక్తులకు తెలియజేశారు.



చివరగా నీరాజన మంత్రపుష్పాలను జరిపి వ్రతసమాప్తి చేయబడింది.అదేవిధంగా వ్రతాన్ని జరిపించుకున్న భక్తులకు ప్రసాదాలు, పూలు, గాజులు, రవికవస్త్రం, కంకణాలు (నోముదారాలు) అందజేయబడ్డాయి.అలాగే పుస్తకప్రసాదంగా దేవస్థానం ప్రచురించిన అష్టోత్తర శతనామకదంబ పుస్తకం" వృక్షప్రసాదంగా ఉసిరి,బిల్వం మొక్కలు అందజేయబడ్డాయి. వ్రతానంతరం వ్రతకర్తలకు శ్రీస్వామిఅమ్మవార్లదర్శనం కల్పించబడింది. దర్శనానంతరం దేవస్థానం అన్నపూర్ణ భవనం నందు భోజన సదుపాయం కూడా కల్పించబడ్డాయి. కాగా భక్తులందరూ వ్రతక్రియను సౌకర్యవంతంగా వీక్షించేందుకు వీలుగా అక్కమహాదేవి అలంకార మండపంలో ఎల్.ఈ.డి స్క్రీనును కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

# నో ప్లాన్..నో యాక్షన్..ఓన్లీ కలెక్షన్..!

**ప్లానింగ్ అధికారులే అక్రమాలను ప్రోత్సహిస్తున్నారా...?**

**విశాఖపట్నం/ గోపాలపట్నం నవంబర్25సూర్య న్యూస్** : జీవీఎంసీ,జోన్8,95,97, కృష్ణరాయపురం చిన్నముసిడివాడ,వేపకుంట జోనల్ కార్యాలయం మరిది సచివాలయం




సంఖ్య 507,499,లో అనుమతుల్లేని అనాధికారిక నిర్మాణం జరిగాయి ఇంతవరకు ఈ నిర్మాణాలపై ఎటువంటి చర్యలు టౌన్ ప్లానింగ్ అధికారులు తీసుకో లేదు పూర్తిగా యూనిట్ డివియేషన్ సెట్ బ్యాక్ డివియేషన్ తో పాటు అదనపు అక్రమ అదనపు నిర్మాణాలు జరిగి ఉన్నాయి గతంలో ఉన్న ఏసీపీ,రఘునాథరావు, టిపిఓ,తేజ,ప్లానింగ్ సెక్రటరీ మంగా,కళావతి, ఈ అక్రమ నిర్మాణాలకు ప్రోత్సహించారు నూతనంగా వచ్చిన ఏసీపీ,రామలింగేశ్వర రావు,టీపీఓ,పద్మ,టీపీబివో,గోపన్న, ఈ అక్రమ నిర్మాణాలపై మాకేమి సంబంధం లేనట్టుగా వ్యవహరించడం పట్ల సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు నిబద్ధతతో పనిచేయాలి పూర్వం జరిగిన అవినీతిని సహకరిస్తూ వాటిని కొనసాగించే దిశగా అడుగులు వేయటం కాదు గాని పనిచేస్తున్న సంస్థ యొక్క పరువు ప్రతిష్టను కాపాడాల్సిన అవసరత అధికారులపై ఉంది ప్రజల టాక్స్ నుండి జీతాల పొందుతున్న అధికారులు కొంతమంది మీడియా బ్రోకర్లు నాయకుల సిఫార్సులకు సపోర్ట్ చేస్తూ ఇటువంటి అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తూ వీరే చేసే అక్రమాలు కథనాలు రాయకుండా ఉంటారని వారికి ఇటువంటి సహకారాలు అందిస్తున్నారని విశ్వసనీయ సమాచారాము కొంతమంది మీడియా సపోర్ట్ చూసుకొని అధికారులు అక్రమ నిర్మాణాలు జరిగా దిశగా అడుగులు వేస్తూ రాష్ట్ర ఖజానాకు గండి కొట్టేస్తున్నారు కూటమి ప్రభుత్వంలో వచ్చిన ఈ అధికారులు నిబద్ధత పనిచేస్తారు అనుకుంటే ప్రభుత్వానికి గండి కొట్టే దిశగా అడుగులు వేయటం విడ్డూరంగా ఉందని కూటమి ప్రభుత్వంలో కొంతమంది నాయకులు గుసగుసలాడుకుంటున్నారు.జోన్8 వేపగుంట కార్యాలయం టౌన్ ప్లానింగ్లో జరుగుతున్న అవినీతిపై సీఎం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నామని కొంతమంది నాయకులు బాహాటంగానే చెబుతున్నారు ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ జోన్8లో జరుగుతున్న అవినీతి బాగోతంపై ఎంక్వైరీ చేసి సహకరిస్తున్న అధికారులపై అక్రమ నిర్మాణం పై చర్య తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# తాళ్ళపూడి గ్రాడ్యుయేట్ ఓటర్లు మొత్తం 1746 ఓటర్లు

**తాళ్ళపూడి నవంబర్ 25 సూర్య న్యూస్** : స్పెషల్ క్యాంపెయిన్ రోజులలో మొత్తం 120 దరఖాస్తులు వచ్చాయి అని 44 పోలింగ్ కేంద్రాలలో బి.ఎల్. ఓ లు అందుబాటులో ఉన్నారు అని తహసీల్దార్ రవీంద్రనాథ్ అన్నారు. మొత్తం 20 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు వచ్చే నెల డిసెంబర్ 5వ తేదీన జరిగే టీచర్ ఎం.ఎల్.సి పోలింగ్ కి సంబంధించి అన్ని పనులు పూర్తి అయ్యాయి అని మొత్తం 61 మంది టీచర్లు ఓటర్లుగా నమోదు అయ్యారు అని అన్నారు. గ్రాడ్యుయేట్ ఓటరు లిస్టు వచ్చాయి అని ప్రతీ గ్రాడ్యుయేట్ వెంటనే మీ పేరు ఉందో లేదో చెక్ చేసుకోవాలి అని తప్పులు ఉంటే సరిచేసుకోవాలి అని అసలు ఓటు లేకపోతే కొత్త ఓటరుగా నమోదు అగుటకు వచ్చే నెల 8 వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చు అని రవీంద్ర





నాథ్ అన్నారు. మొత్తం 3 గ్రాడ్యుయేట్ పోలింగ్ కేంద్రాలలో 1746 మంది డిగ్రీ ఓటర్లుగా నమోదు అయ్యారు అని అన్నారు ఏ.యస్. ఓ జోడాల మాట్లాడుతూ ఓటరు లిస్ట్ లో మీ పూర్తి వివరాలు చెక్ చేసుకొని తప్పులు సరి చేసుకోవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమం లో బి.ఎల్. ఓ లు, ఏ.యస్. ఓ జోడాల వేంకటేశ్వర రావు, వి.ఆర్. ఓ లు పాల్గొన్నారు .

# పేద విద్యార్థులకు సహాయం అందించడంలో ముందుటున్న జయన్న

**గుంతకల్లు నవంబర్ 25 సూర్య న్యూస్** : పట్టణంలో గవర్నమెంట్ డిగ్రీ కళాశాల లో చదువుతున్న ఒక పేద విద్యార్థి కి పరీక్ష ఫీజు ను యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.జయన్న ఆర్థిక సాయం అందించి ఆ అబ్బాయి కి మనో ధైర్యాన్ని ఇస్తూ బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. భవిష్యత్తు లో కూడా ఏదైనా అవసరం ఉంటే ఖచ్చితంగా సహాయం చేస్తాను అని చెప్పారు.పరీక్ష ఫీజు కట్టడానికి ఇబ్బంది పడుతున్న



విషయాన్ని AISF స్టూడెంట్ యూనియన్ నాయకులు వెంకట్ నాయక్ తెలిపారు. మేము సంప్రదించిన వెంటనే స్పందించి సాయం అందించినందుకు సంస్థ డైరెక్టర్ జయన్న కి స్టూడెంట్స్ యూనియన్ నాయకులు మరియు విద్యార్థి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**జిల్లా యస్.పి. జి. కృష్ణ కాంత్**

**నెల్లూరు నవంబర్ 25సూర్య న్యూస్** : సోమవరం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో 77 ఫిర్యాదులను సేకరించారు ఎస్పీ కృష్ణ కాంత్.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో జిల్లా యస్.పి. మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ఇలా ఉన్నాయి.వేదాయపాలెం పరిధికి





చెందిన వ్యక్తికి ప్రముఖ బ్యాంక్ నందు పీ ఓ ఉద్యోగం ఇప్పిస్తానని వేదాయపాలెంనకు చెందిన బెనర్జీ అనే వ్యక్తి నమ్మించి, 25 లక్షలు నగదు తీసుకొని, ఉద్యోగం లేక, నగదు తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, న్యాయం చేయాలని విలపించగా, వెంటనే విచారించి చర్యలు తీసుకోవాలని యస్.పి. ఆదేశించారు.బెంగుళూరుకు చెందిన రూప్ కుమార్ అనే వ్యక్తికి పొలం వివాదంలో 5 సంవత్సరాలు కోర్టు జైలు శిక్ష విధించగా, ఆ కేసును రాజీ చేసుకోవాలని టి పి గూడూరు పరిధికి చెందిన వ్యక్తిని రూప్ కుమార్, అతని అనుచరులు బెదిరిస్తూ, ఇబ్బందులు పెడుతున్నారని, విచారించి చర్యలు తీసుకోవాలని బాధ్యతులు కోరారు.మనుబోలు పరిధికి చెందిన వ్యక్తిని అతని కొడుకులు ఉదయ్ కిరణ్, సుబ్రహ్మణ్యం అను వారు ఆస్థి కోసం వేధిస్తున్నారని, ఇంటి నుండి గెంటివేసి తలుపులు వేశారని, న్యాయం చెయ్యాలి అని పోలీస్ లను ఆశయించారు. నవాబ్ పేట పరిధికి చెందిన మహిళ యొక్క రెండవ కొడుకు ఉరేసుకొని మరణించారని, తన మరణంపై అనుమానంగా ఉందని, లోతుగా దర్యాప్తు చేసి న్యాయం చేయాలని, నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరారు.వేదాయపాలెం పరిధికి చెందిన మహిళను తన బావ ఇస్మాయల్ ఫోన్ లో బెదిరిస్తూ, వేధిస్తున్నారని, తన వల్ల మా కుటుంబంలో వివాదాలు వస్తున్నాయని, విచారించి న్యాయం చేయాలని, నా కుటుంబం నిలబెట్టాలని ఓ మహిళ ఆవేదన. ముత్తుకూరు పరిధికి చెందిన మహిళను అదే మండలానికి చెందిన సుధాకర్, తిరుపాలు, సుభరత్న అనే వాళ్ళు అక్రమంగా ఇంట్లోకి ప్రవేశించి, కొట్టి గాయపరిచారని, ముత్తుకూరు స్టేషన్ లో కేసు నమోదు అయిందని, ఇరువురుకి పొలం వివాదం ఉన్నట్లు, విచారించి న్యాయం చేయాలని అభ్యర్థించారు. బోగోలు పరిధికి చెందిన వృద్ధుని కొడుకులు ఆస్థి విషయమై వేధిస్తూ, ఇబ్బందులకు గురిచేస్తున్నారని, విచారించి న్యాయం చేయాలని, అదేవిధంగా కోవూరు పరిధికి చెందిన మహిళ భర్త చనిపోగా, పుట్టింటిలో ఉన్నట్లు, తన మేనమామ ఇంట్లో నుండి వెళ్ళిపోవాలని కొట్టినట్లు, ఖాళీ చేయాలని వేధిస్తున్నట్లు, విచారించి న్యాయం చేయాలని కోరారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ జి. కృష్ణ కాంత్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా యస్.పి.టౌన్ డి.ఎస్.పి శ్రీనివాస రెడ్డి, డిటిసి డిఎస్పి గిరిధర్, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, ఎస్ బి-1,2 సి ఐ లు కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య



## సస్పెండ్ కాబడిన వీఆర్ఏలను...
# తిరిగి విధులలో చేరిక

**తహసిల్దారుకు ధన్యవాదాలు తెలిపిన మండల వీఆర్ఏ సంఘం**

**హొళగుంద నవంబర్ 25 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దారు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏ లు టి.మల్లయ్య,సిద్దలింగలు కొన్ని



అనివార్య కారణాలవల్ల సస్పెండ్ చేసిన విషయం అందరికీ తెలిసిందే. సస్పెండ్ కాబడిన వీఆర్ఏలు టి.మల్లయ్య, సిద్ద లింగలను స్థానిక తహసిల్దారు కె.సతీష్ వీఆర్ఏల రాష్ట్ర అధ్యక్షుల వారి విన్నపం మేరకు సస్పెండ్ ఎత్తివేసి తిరిగి వారిని విధులలోకి తీసుకోవటంతో వారు సదరు తాసిల్దారు సతీష్ కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తోటి మండల వీఆర్ఏల సంఘం నాయకులు కూడా తాసిల్దారుకు మరియు రాష్ట్ర సంఘానికి ధన్యవాదాలు తెలిపారు. తోటి వీఆర్ఏలు సస్పెండ్ కావడంతో వారి కోసం రాష్ట్ర విఆర్ఏల సంఘం తహసిల్దారుకు విన్నవించటం హర్షించదగ్గ విషయమని మండల వీఆర్ఏల సంఘం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అశోక్ మండల నాయకులు మౌలాలి, లక్ష్మి, తిక్కయ్య, ఈరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఛలో విశాఖ కరపత్రాలు విడుదల చేసిన బీఎస్పీ

**జగ్గయ్యపేట నవంబర్ 25 సూర్యన్యూస్** : బీఎస్పీ నియోజకవర్గ ముఖ్య కార్యవర్గ సమావేశం స్థానిక బీఎస్పీ కార్యాలయంలో సోమవారం జరిగింది. విశాఖ స్టీల్ ప్లాంట్




ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)ఆధ్వర్యంలో విశాఖలో డిసెంబర్ 1వ తేదీ జరిగే "బహుజన ధర్నా"ను విజయవంతం చేయాలని కోరుతూ ,ఆ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చలకూర పుష్పరాజు, రాష్ట్ర కార్యదర్శి కొదమల ప్రభుదాసు,బీసీ సమన్వయ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు అంగడాల పూర్ణచంద్ర రావు విడుదల చేశారు. ఈ సందర్భంగా పుష్పరాజ్ మాట్లాడుతూ డిసెంబర్ 1వ, తేది విశాఖపట్నం లో జరిగే "బహుజన ధర్నా "లో రాజ్యసభ సభ్యులు రాంజీ గౌతమ్ పాల్గొంటారని, ఈ ధర్నా కు నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో కార్యకర్తలను తరలించాలని ఆయన నాయకులను కోరారు.రాష్ట్ర కార్యదర్శి ప్రభుదాస్ మాట్లాడుతూ పార్టీ సభ్యత్వాలు త్వరగా పూర్తి చేసి, స్థానిక ఎన్నికలకు సమాయాత్తం కావాలని పిలుపునిచ్చారు. బీసీ సమన్వయ సంఘం రాష్ట్ర చైర్మన్ అంగడాల పూర్ణచంద్రరావుమాట్లాడుతూ, విశాఖపట్నం ధర్నా కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ, పెద్ద సంఖ్యలో బీసీలు ధర్నాలో భాగస్వాములుగా పాల్గొంటారని తెలిపారు.బీసీ కుల జనగణన ఉద్యమంలో బీసీలకు సహకరించాలని బహుజన్ సమాజ్ పార్టీ నాయకులను కోరారు.ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పచ్చిపాల నాగేశ్వరావు యాదవ్, ఓబీసీ మహాజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి కుంభం వెంకట్, శాలి వాహన సంఘం రాష్ట్ర నాయకులు పోలంపల్లి రాధమ్మ,బీసీ సంఘాల నాయకులు పొల్లా రాజా,గోనెల పద్మావతి,బీఎస్పీ నాయకులు కె వి రత్నం, రాజశేఖర్, హెప్సిబా, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# జిసిసి బలోపేతానికి చర్యలు

**ప్రైవేటు సరుకులతో పోటీపడే విధంగా జిసిసి సరుకులు తయారీ**

**కార్మికుల సమస్యలు పరిష్కారానికి కృషి జిసిసి చైర్మన్ కిడారి. శ్రావణ్ కుమార్**

**పాడేరు నవంబర్ 25సూర్య న్యూస్:** గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం జీసిసిని పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. జి సి సి బలోపేతానికి అవసరమైన చర్యలు





చేపడుతున్నామని జి సి సి చైర్మన్ కిడారి. శ్రావణ్ కుమార్ మీడియాతో అన్నారు. విజయనగరం లోగల సబ్బుల తయారీ యూనిట్ని ఆయన సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా సబ్బులు ఏ యంత్రాలతో తయారు చేస్తున్నారు, ఏ విధంగా తయారు చేస్తున్నారు, రకాలు వాటి నాణ్యత తదితర విషయాలపై పూర్తిగా ఆరా తీశారు ,ఈ సందర్భంగా మామూలు చేతి యంత్రాలతోనే సబ్బులు తయారు చేస్తున్నామని, దాని ద్వారా ఉత్పత్తి నెమ్మదిగా ఉంటుందని సిబ్బంది చెప్పగా ఆటోమేటిక్ యంత్రాలు ఏర్పాటుకు ముఖ్యమంత్రితో మాట్లాడి చర్యలు తీసుకుంటానాని అన్నారు.ప్రైవేటు సరుకులు మాదిరిగా జిసిసి సరుకు లు జనాలను ఆకర్షించే విధంగా నాణ్యతతో తయారు చేయాలని అన్నారు. ముఖ్యంగా సబ్బుల మోడల్ పాతవిగా కనిపిస్తున్నాయని వాటి రూపును మార్చి కార్పొరేట్ మాదిరిగా వీటిని కూడా తయారు చేస్తామని, నాణ్యత విషయంలో రాజీ పడే పరిస్థితి ఉండదని అన్నారు .ఈ సందర్భంగా సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చం అందించి సాలు కప్పి సన్మానించారు. అదేవిధంగా అవుట్సోర్సింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని వారు శ్రావణ్ కుమార్ కు వినతి పత్రం అందించగా ఆయన సానుకూలంగా స్పందించారు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా చర్యలు చేపడతానని చెప్పారు ఈ కార్యక్రమంలో జిసిసి సిబ్బంది సువర్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## చలికాలంలో సంక్రమించే వ్యాధులపై
# జాగ్రత్తగా ఉండండి

**రాయదుర్గం నవంబర్ 25 సూర్య న్యూస్** చలికాలంలో వచ్చే టీ బీ, నిమోనియా, అస్మా వంటి వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల



పరిశుభ్రత పాటించడం వల్ల వాటి నుండి రక్షణ పొందవచ్చునని రాయదుర్గం పట్టణంలోని ఆరోగ్య విద్యాబోధకులు లక్ష్మీనారాయణ మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ నాగేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు మేధార్ స్ట్రీట్ పరిధిలోని 18 వ వార్డు ప్రజలకు స్వచ్ఛ రాయదుర్గం స్వస్థ్య రాయదుర్గం లో భాగంగా సీజనల్ వ్యాధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కలుగచేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాచి వడబోచిన నీరును త్రాగడం వల్ల టైఫాయిడ్ మరియు జాండీస్ వంటి వ్యాధుల నుండి కాపాడుకోవచ్చునని తెలిపారు. చేతులు సబ్బుతో పరిశుభ్రంగా కడుక్కోవాలని దీనివల్ల న్యుమోనియా, టీ బీ వంటి దాదాపు 80 శాతము శ్వాస కోశ జబ్బులు రాకుండా కాపాడుకోవచ్చు నన్నారు దోమలు పుట్టకుండా వారానికి ఒకసారి డ్రై డే పాటించాలని, ఇంటి పరిసరాలలో శుభ్రంగా ఉంచుకోవాలని , దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలని తెలిపారు. జ్వరము వచ్చిన వెంటనే ఎటువంటి అశ్రద్ధ చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రి కు వెళ్ళాలని అక్కడ అన్ని రకాల పరీక్షలు ఉచితంగా ఇవ్వడము జరుగుతుందని తెలిపారు. బహిరంగ మల సర్జన చేయకుండా లెట్రిన్ లు ఉపయోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సెక్రటరీ రాముడు , హెల్త్ సెక్రటరీలు సుజాత ,అరుణ , లలిత, సునీత,శైలజ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకుంటా - చంద్రగిరిఎమ్మెల్యే పులివర్తి నాని

**పంట నష్టం అంచనాలకు ప్రణాళికలను సిద్ధం చేయండంటూ అధికారులకు ఆదేశం**

**చిన్నగొట్టిగల్లు నవంబర్ 25 సూర్య న్యూస్**







ఏనుగుల దాడులలో పంట నష్టం వాటిల్లిన రైతులను ఆదుకుంటానని చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే పులివర్తి నాని ఎగవూరు దిగవూరు పంచాయతీలలో పర్యటించారు. రైతులు పండించిన వరి,మామిడి,అరటి,టమోటాల వంటి పంటలు ఏనుగుల దాడులతో భారీగా నష్టపోయామని రైతులు కన్నీటి పర్యాంతమై ఎమ్మెల్యే పులివర్తి నానికి మొరపెట్టుకున్నారు. పంట నష్టం ను పరిశీలించి ప్రభుత్వం నుంచి నష్టపరహారం అందేలా తన వంతు కృషి చేస్తానని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. బాధిత రైతుల పంట నష్ట అంచనాలను ప్రణాళికలుగా సిద్ధం చేయాలని సంబందిత అధికారులను ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశించారు. వ్యవసాయ పంటలను పండించుకునే రైతుల కష్టాలు ఎలా ఉంటాయో తనకు తెలుసని అన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రైతులను అన్ని విధాలుగా ఆదుకోవడానికి కృషి చేస్తానని అన్నారు. అడవి జంతువుల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యే పులివర్తి నాని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జనార్ధన్ రాజు,ఎంపీడీవో గిడ్డయ్య,ఆర్ ఐ జానకి రామయ్య,ఈవోపిఆర్డి సోమశేఖర్ రెడ్డి, ఏవో ధనలక్ష్మి, హెచ్ ఓ శివకుమారి, ఎస్సై రాఘవేంద్ర, పంచాయతీ కార్యదర్శులు రామ్మోహన్, రోజా రాణి,ఎంసివో గిరి, మండల క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివకుమార్, ఆర్ వి రమణ రెడ్డి, మోహన్ రెడ్డి, చోటా మస్తాన్, సుబ్రహ్మణ్యం, వెంకటరత్నం, మల్లికార్జున రెడ్డి, దేసిరెడ్డి రఘునాథ్ అన్న సముద్రం మధు తదితరులు పాల్గొన్నారు.

## కోటి లింగ హరిహర క్షేత్రంలో
# పోటెత్తిన భక్తులు



**జగ్గయ్యపేట నవంబర్ 25 సూర్యన్యూస్** మండలంలోని ముక్త్యాల గ్రామం వద్ద ఉన్న కోటిలింగాల హరిహర క్షేత్రంలో వేంచేసియున్న శ్రీ కామాక్షి సమేత పంచముఖ అమృత కోటిలింగ హరిహర స్వామి దేవాలయానికి కార్తీక మాసం చివరి సోమవారం రోజున భక్తులు పోటెత్తారు.ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు భక్తులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.లింగ ప్రతిష్టలు చేస్తున్నారు. ప్రత్యేక హెూమాలు జరిగాయి.ఆలయ ప్రాంగణంలో దీప తోరణాలు వెలిగించారు. దేవాలయ అధికారులు భక్తుల కోసం ఉచిత భోజన వసతిని ఏర్పాటు చేశారు.

## ఎరుకల నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలు
# సర్టిఫికెట్లపై పోరాటం

**తూర్పుగోదావరి జిల్లా ఎరుకల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మానుపాటి రామకృష్ణ**

**అనపర్తి ఎమ్మార్వో కి వినతి పత్రం**

**రాజమహేంద్రవరం రూరల్ నవంబర్ 25సూర్య న్యూస్:** ఎరుకల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మానుపాటి రామకృష్ణ ఆధ్వర్యంలో అనగా సోమవారం ఎరుకల నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలు సర్టిఫికెట్ల పై పోరాటంలో భాగంగా అనపర్తి ఎమ్మార్వో కి వినతి





పత్రం ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా అధ్యక్షులు రామకృష్ణ మానుపాటి మాట్లాడుతూ కొందరు బీసీ కులాల వారు గత కొన్ని సంవత్సరాలుగా దొంగ ఎరుకల సర్టిఫికెట్లను పొందుతూ మేము ఎరుకల వారమని చెప్పుకొనుచు గత ప్రభుత్వంలో ఎరుకల సంఘం వారిని మోసం చేస్తున్నారని తెలియజేశారు. ఇలాగే జరిగితే మా ఎరుకల జాతికి తీరని అన్యాయం జరుగుతుందని వాపోయారు ఈ దొంగ ఎరుకల సర్టిఫికెట్లపై మా సంక్షేమ సంఘం అలుపెరుగని పోరాటం చేస్తున్నామని తెలియజేశారు. మా ఈ న్యాయ పోరాటానికి గౌరవ ఉన్నత ప్రభుత్వ అధికారులు సహకారం అందించాలని కోరారు లేకుంటే మా ఎరుకల జాతి భావితరాల భవిష్యత్తు అగమ్యగోచరంగా తయారవుతుందని తెలియజేశారు.ఎరుకల సంక్షేమ సంఘం అధ్యక్షులు రామకృష్ణ మానుపాటి పత్రికా ముఖంగా మాట్లాడుతూ మీడియా సోదరులు కూడా ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి తమ వంతు సహకారం అందించాలని మా ఈ న్యాయ పోరాటానికి అటు ప్రభుత్వ వారు ,ఇటు పత్రిక సోదరులు సహకారంతోపాటు మా ఎరుకల జాతి అంతా ఒక తాటిపైకి తీసుకొచ్చి పోరాటం ఇంకా ఉధృతం చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు వల్లపు ప్రసాద్,స్టేట్ సెక్రెటరీ గాడ శ్రీను ,జాయింట్ సెక్రెటరీ సింగం శ్రీను, రాయవరం మండలం ఎరుకల సంఘం అధ్యక్షుడు గాడా చిన్న పట్టాభి , అమలదాసు రాంబాబు, మానుపాటి పరశురాం, మానుపాటి పట్టాభి, మానుపాటి రాంబాబు, కంప సత్తి రుద్రాక్ష, కంప సత్తి వెంకటరమణ, గాడ దుర్గ, మొదలగు వారు పాల్గొన్నారు.

## అన్నదాన సత్ర వన సమారాధనకు హాజరైన
# ఎమ్మెల్యే సత్యానందరావు

**విద్యార్థులకు నగదు బహుమతి,వృద్ధులకు దుప్పట్లు అందజేత**



**ఆత్రేయపురం నవంబర్25 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో రావుల పాలెం మండలం పొడగట్లపల్లి గ్రామంలో ఉన్న ఉప్పలపాటి జానకియమ్మ అన్నదాన సత్ర వన సమారాధనకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్రంలో పూజలు నిర్వహించి,వన భోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం సత్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నగదు బహుమతులను,పుస్తకాలను విద్యార్థులకు,అలాగే వృద్ధులకు దుప్పట్లను సత్యానందరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అన్నదాన సత్ర ఈవో రాధాకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 200 రూపాయలకే పోస్టల్
# ఐపిపిబి అకౌంట్

**గోరంట్ల నవంబర్25 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు. ఏపీ పోస్టల్ సర్కిల్ ఆధ్వర్యంలో యన్ పీ సీఐ లింకేజ్, ఆధార్ సీడింగ్, ద్వారా అకౌంట్



ప్రారంభించడానికి పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో పట్టణ, గ్రామ పోస్ట్ ఆఫీస్ లలో 200 రూపాయలకే ఖాతాలు ప్రారంభించవచ్చునని పోస్టల్ అసిస్టెంట్ సూపర్డెంట్ కళ్యాణ్ రామ్ తెలిపారు. గోరంట్ల తపాలా కార్యాలయం ముందు సోమవారం నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో పోస్టల్ అసిస్టెంట్ సూపర్డెంట్ కళ్యాణ్ రామ్, గోరంట్ల పోస్ట్మాస్టర్ క్రిష్టప్ప, అంజి పాల్గొని పలువురుకు ఐపీపిబి ఖాతాల గురించి అవగాహన కల్పించారు.గోరంట్ల తపాలా కార్యాలయ పరిధిలోని బ్రాంచ్ పోస్ట్మాస్టర్లు పోస్ట్మాన్లు, ఈ ఖాతాలను ప్రజల ద్వారా తెరిపించడానికి సన్నాహాలు చేపట్టారు. ఖాతాలు తెరవడానికి పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు హాజరయ్యారు. ఈ లింకేజీ ద్వారా ఉపాధి హామీ, గ్యాస్ రాయితీ, అమ్మ ఒడి, పీఎం కిసాన్ , ఆడబిడ్డ నిధి , నిరు ద్యోగ భృతి,వంటి రాయితీ పథకాలు నేరుగా మీ ఖాతాల్లో జమ కానున్నాయని, కావున ప్రతి ఒక్కరూ ఈ ఖాతాను చేయించుకోవాలని సూచించారు, 18 సంవత్సరాల నిండిన యువతి యువకులు ఫోన్ నెంబర్ ఆధార్ కార్డు ఉంటే పోస్టర్ ఐపిపి అకౌంట్ 200 రూపాయలతో ప్రారంభించవచ్చునని, కావున మహిళలు వీటిని వినియోగించుకోవాలని, పోస్టర్ ఏఎస్పి కళ్యాణ్ రామ్ తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి గోరంట్ల పోస్ట్ ఆఫీస్ నందు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పులేరు పోస్ట్ మాస్టర్ రవి నాయక్ పోస్ట్మాన్లు, శివ నాయక్, గణేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళిత గిరిజనుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో...
# గుండ్లపల్లి శాంతిరాణికి ఘనంగా సన్మానం

**గుంతకల్లు నవంబర్ 25 సూర్య న్యూస్ :** గుంతకల్లు పట్టణానికి చెందిన సమాజ సేవకురాలు మరియు అఖిల భారత దళిత గిరిజనుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అయినా గుండ్లపల్లి శాంతి రాణి విజయవాడలో జరిగిన అఖిల భారత దళిత గిరిజనుల బహుజన సంక్షేమ సంఘం ఆరవ వార్షికోత్సవానికి ప్రత్యేక ఆహ్వానితురాలుగా సభకు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు ఎనవల ఆంజనేయులు,శాంతిరాణిని ఉద్దేశించి మాట్లాడుతూ..... సమాజంలో ఆమె చేస్తున్న సేవలు మరువలేనివని అక్క అని అంటే నేనున్నానని భరోసా కల్పిస్తూ...ఉన్నదాంట్లోనే కొంచెం దానం చేస్తూ ముఖ్యంగా నిత్యం ప్రజా సమస్యల కోసం పోరాడే నాయకురాలని,ఆమె చేసిన సోషల్ సర్వీసులను గుర్తించిన కొన్ని సంస్థలు ఆమెకు అవార్డు ప్రధానం




చేయడం జరిగింది. మా సంస్థకు సమాజానికి ఆమె సేవలు ఎల్లప్పుడు అవసరమని, అనునిత్యం న్యాయం కోసం పోరాడే నాయకురాలు మన గుండ్లపల్లి శాంతిరాణి అని తెలియజేశారు. అనంతరం వ్యవస్థాపక అధ్యక్షులు ఎనవల ఆంజనేయులు గుండ్లపల్లి శాంతిరాణి, ఆది, దంపతులను శాల్వా పూలమాలతో సత్కరించి అవార్డు ను ప్రధానం చేశారు. అనంతరం శాంతిరాణి మాట్లా డుతూ.... అన్ని జన్మలలో మానవ జన్మ ఉత్తమమైనదని, దాంట్లోనే సాటివారికి సహాయపడుదాం ఆపదలలో వున్నవారికి మేము మీకు అండగా ఉన్నామని ధైర్యాన్ని కలిపించండి అని మరియు ఈ సభకు ఆహ్వానించి సన్మానించిన ఎనవల ఆంజనేయులు కి ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసు కుంటున్నాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుంచి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం 26 నవంబర్, 2024

## తిరుమలగిరి వెంకన్నకు...
# వెండి ఊయల రేకుల సమర్పణ



**జగ్గయ్యపేట నవంబర్ 25 సూర్యన్యూస్ :** మండలంలోని తిరుమలగిరి గ్రామంలో వేంచేసి ఉన్న స్వయంభూ శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానమునకు స్వామివారి కైంకర్యముల నిమిత్తం సోమవారం వత్సవాయి వాస్తవ్యులు దుడ్డి శ్రీనివాసరావు 2 కేజీల 200 గ్రాముల వెండి ఊయల రేకులు సమర్పించారు.ఆలయ అర్చకులు తిరునగరి రామకృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి తీర్థ ప్రసాదాలు అందజేసారు.

## భారతీయ జనతా పార్టీలలో చేరిన
# పలువురు నాయకులు

**గోరంట్ల నవంబర్ 25 సూర్య న్యూస్** మండలానికి చెందిన పలువురు నాయకులు సోమవారం బిజెపి తీర్థం పుచ్చుకున్నారు.ధర్మవరం భారతీయ జనతా పార్టీ



కార్యాలయంలో శ్రీ సత్యసాయి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు జిఎం శేఖర్ నాయకత్వంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై సత్య కుమార్ యాదవ్ సమక్షంలో గోరంట్ల కు చెందిన వడల చంద్రారెడ్డి, గాండ్ల జెకె జగన్మోహన్, విజయ్ కుమార్ రెడ్డి లు బీజేపీ పార్టీలోకి చేరారు. వీరికి సాధారణ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు,ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి,బొట్టు శ్రీనివాసులు ,బోయ లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**కొవ్వూరు నవంబర్ 25 సూర్య న్యూస్ :** సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సోమవారం అందించారు ఐ. పంగిడికి చెందిన వెంకట రమణకు రూ. 41, 048, దొమ్మేరుకు చెందిన వేల్పూరి జానకికి రూ.30,028, పెనకనమెట్టకు చెందిన గూడపాటి గంగరాజుకు రూ.33,000, కాపవరంకి చెందిన పేరాబత్తుల వీర వెంకట సత్యనారాయణకు రూ.43,025 మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఉన్నారు .

## ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న
# పామిడి జన సైనికులు

**పామిడి నవంబర్ 25 సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనంతపురం జిల్లా అధ్యక్షుడు టిసి వరుణ్ కి అహుడ చైర్మన్ పదవి వచ్చిన సంగతి



అందరికీ తెలిసినదే అందులో భాగంగానే సోమవారం టి సి వరుణ్ ప్రమాణ స్వీకారం మహోత్సవానికి గుంతకల్ నియోజకవర్గం ఇన్చార్జి వాసగిరి మణికంఠ ఆధ్వర్యంలో పామిడి పట్టణానికి చెందిన జనసైనికులు బయలుదేరి వెళ్లారు అనంతరం జనసైనికులు మాట్లాడుతూ కుటుంబ ప్రభుత్వం వచ్చిన తర్వాత అహుడ చైర్మన్ జనసేన పార్టీకి ఇవ్వడం చంద్రబాబు నాయుడుకి పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు ఎందుకంటే పార్టీ కోసం పని చేసిన వ్యక్తులకు ఎవరికైనా పదవులు వస్తాయనిడానికి పవన్ కళ్యాణ్ ఉదాహరణ ప్రజల కోసం అభిమానుల కోసం రెండు చోట్ల పోటీ చేసి ఓడిపోయిన ఏ మాత్రం వెనకాడకుండా నా వెనుక కార్యకర్తల ఉన్నారని ధైర్యంతోనే ముందుకెళ్లాడు ఇప్పుడు ఉప ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్నే కాదు కేంద్ర రాజకీయాల్లో కూడా చక్రం తిప్పుతున్న ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ మాత్రమేనని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ,కొట్టాల సూర్యనారాయణ ,వడ్డే రాము ,రామాంజనేయులు, ప్రతాప్ ,రాజు ,నాగేంద్ర, నాగరాజు ,నవీన్, రవితేజ ,సందీప్, కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా చురుకు గా తెలుగుదేశం పార్టీ
# సభ్యత్వ నమోదు కార్యక్రమం

**యాడికి నవంబర్ 25 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం ఎదురుగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం తెలుగుదేశం కన్వీనర్ రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ సందర్భంగా కన్వీనర్






మాట్లాడుతూ సభ్యత్వం తీసుకున్న వారికి ఐదు లక్షల ప్రమాద బీమా ఉంటుందని తెలిపారు. సభ్యత్వం వ్యాలిడిటీ రెండు సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. తెలుగుదేశం సభ్యత్వాన్ని ప్రతి నాయకుడు ,కార్యకర్తలతో చేపించాలని కోరారు. పార్టీ కమిటీ లో ఉన్న సభ్యులందరూ తమ వార్డులలో సభ్యత్వాన్ని చురుకుగా చేపించాలని కోరారు. తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకోవాలని ఈ సందర్భంగా కన్వీనర్ రుద్రమ నాయుడు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దడియాల ఆది, పట్టణ అధ్యక్షులు వెలిగండ్ల ఆదినారాయణ, మైనార్టీ అధ్యక్షుడు సుభాన్, మధురాజు, బొట్టు శేఖర్ చంద్ర, చందు, ఫిరోజ్, చంద్రశేఖర్ రెడ్డి, మునీంద్ర, ఉదయ్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలి

## ప్రజలు నుంచి144 అర్జీలను స్వీకరణ:జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 25సూర్య న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ( పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వచ్చిన అర్జీలను నిర్నీత కాల వ్యవధిలోనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పేర్కొన్నారు.సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్ ) ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డిఆర్వో టి. సీతారామమూర్తిలతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను గడువులోగా వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని, ఆన్లైన్లో ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన చేసి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయమై డిఆర్ఓ ప్రతిరోజు మానిటర్ చేయాలన్నారు. ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను కోరారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో





ప్రజలు నుంచి144 అర్జీలను స్వీకరించామన్నారు. ఇందులో ఆన్ లైన్ ద్వారా143 ఆఫ్ లైన్ ద్వారా ఒక్క అర్జీ వచ్చాయన్నారు.ఈ కార్యక్రంలో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు,డిఆర్ఓ టి. సీతారామమూర్తి, సిపి ఓ ఎల్. అప్పలకొండ, జిల్లా సహకార అధికారి శ్రీరాములు నాయుడు,.జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.మాధవరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి వి.కృష్ణారావు,జిల్లా పశుసంవర్ధక శాఖధికారి శ్రీనివాసరావు, జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి ఏ. దుర్గేష్, జిల్లా హార్టికల్చర్ అధికారి బి . సుజాత కుమారి, డిఆర్డిఏ పిడి ఎన్విఎస్ మూర్తి, జిల్లా ఆర్ అండ్ బి అధికారి ఎస్ బి వి రెడ్డి, డి ఎల్ డి ఓ వీణా దేవి, డీఎస్ఓ కె వి ఎస్ ఎన్ ప్రసాద్, జిల్లా పరిశ్రమల అధికారి జి. రవిశంకర్, డి ఎమ్ సీ ఎస్ టి. రాధిక, ఇంఛార్జి జిల్లా గ్రామ పంచాయతీ అధికారి ఎమ్. నాగలత, పరిశ్రమల సహాయ సంచాలకులు ప్రదీప్ కుమార్, డి ఎంహెచ్ఓ డా. కె. వెంకటేశ్వరరావు, డిసిహెచ్ ఓ డా. పద్మశ్రీ, డిఇ ఓ క్. వాసుదేవరావు, జిల్లా గిరిజన ఎస్ఎసంక్షేమ అధికారి కేఎన్ జ్యోతి ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ ను సందర్శించిన ప్రభుత్వ విప్



**నందిగామ నవంబర్ 25 సూర్య న్యూస్:** ఎంతో మంది పేదలు తినడానికి తిండి లేక పస్తులు పడుకుంటున్న సందర్భాలు ఉన్నాయని, అన్న క్యాంటీన్ల ద్వారా పేదల కడుపు నింపుతున్నామనే సంతోషం తనకు ఉందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. సోమవారం నందిగామ పట్టణంలోని పురపాలక రైతు బజార్ వద్ద ఉన్న ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ సందర్శించి పేదలకు స్వయంగా వడ్డించారు.

## సెలవు దినాల్లో పాఠశాలలో
# మద్యం సేవిస్తున్నరు..!

**ఇళ్లపైకి మద్యం బాటిల్లు, రాళ్లు విసురుతున్నారు**

**చర్యలు తీసుకోవాలని మంత్రి సవితమ్మను కోరిన కాలనీవాసులు**



**సోమందేపల్లి నవంబర్ 25 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని జగ్జీవన్ రామ్ నగర్ లో ఉన్న పాఠశాలలో సెలవు దినాలలో యువకులు కొంతమంది మద్యం, సేవిస్తూన్నారు,ఆకా తాయిల వళ్ల చుట్టు పక్కల నివాసాల పైకి రాళు ,,మద్యం బాటిళ్లు, విసురుతున్నారని, అందువల్ల చుట్టుపక్కల నివాసముంటున్న కుటుంబాల వారికి,మహిళలకు,చాలా ఇబ్బందికరంగా ఉందని,ఆకాంకాయిలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము, అదే విరంగా పాఠశాలకు కాంపౌండ్ లేకపోవడంతో,లోపలకు ఆకతాయిలు లోపలకు వెళ్లకుండా ఉండాలంటే,కాంపౌండ్ వాల్,గేటు, ఏర్పాటుచేసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు వుండవని దయచేసి ఈ సమస్యకు వెంటనే పరిష్కారం చూపాలని, జగ్జీవన్ రావ్ కాలనీవాసులు మంత్రి సవితమ్మను కోరారు.

## మానుకోట బిఆర్ఎస్ మహాధర్నా కు భారీగా తరలిన
# బయ్యారం బిఆర్ఎస్ కార్యకర్తలు

**మహబూబాబాద్ నవంబర్ 25 సూర్య న్యూస్:** రాష్ట్ర మాజీ మంత్రి కేటీఆర్ మానుకోట జిల్లా కేంద్రంలోని స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ఎదుట ధర్నా కు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు భారీగా హాజర య్యారు.ఈ మహా ధర్నా లో కేటిఆర్ మాట్లాడుతూ లగుచర్ల ఘటనలో జైల్లో ఉన్న గిరిజనులను వెంటనే విడుదల చేయాలని వారిపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య బద్ధంగా ధర్నా ఏర్పాటు



చేస్తే కాంగ్రెస్ పాలకులు అడ్డుతగులడం సిగ్గుమాలిన చర్య అన్నారు.మానుకోట గిరిజన జాతి తరపున మహా ధర్నా కు మద్దతు గా బయ్యారం గ్రామపంచాయతీ నుండి బిఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నీలారపు సంపత్ యాదవ్, కీర్తి ఉదయ్, రేఖ యాకయ్య, పోతుగంటి గణేష్,యరసంగి పాపయ్య, పోతుగంటి బ్రహ్మచారి,నల్లబోతు వినయ్,బయ్యారం మండల యూత్ కార్యకర్తలు, బయ్యారం టౌన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సారా విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్టు



**ఆత్రేయపురం నవంబర్25 సూర్య న్యూస్** ఆలమూరు స్థానిక ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ పరిధిలోమండపేట మండలాలలో నిబంధనలకు విరుద్ధంగా సారాను విక్రయిస్తున్న అరెస్ట్ చేసామని ఆలమూరు ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం ఆలమూరు మండలం మడికి బుడుగువానిలంక, మండపేట పరిధిలో కేశవరం గ్రామంలో దాడులు నిర్వహించామన్నారు.ముగ్గురు ని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 35 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

## కోమటి కిరణ్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించిన
# ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ /చందర్లపాడు నవంబర్ 25 సూర్య న్యూస్** నియోజకవర్గ చందర్లపాడు మండలం పొక్కునూరు తెలుగుదేశం పార్టీ నాయకులు కోమటి కిరణ్ కుమార్ కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరామర్శించారు.ఇటీవల కాలంలో కిరణ్ కుమార్ అకాల మరణం చెందగా సోమవారం నాడు వారి దశదినకర్మ కార్యక్రమ సందర్భంగా పొక్కునూరు గ్రామంలో వారి స్వగృహమునందు జరిగిన కార్యక్రమంలో స్థానిక గ్రామ మండల పార్టీ నేతలతో కలిసి పాల్గొన్నారు. కిరణ్ కుమార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# బాల్య వివాహాల పై అవగాహన సదస్సు –సీఐ గంగాధర్

**గోనెగండ్ల నవంబర్ 25 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బాల్య వివాహాల అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి



ముఖ్య అతిధులుగా సీఐ గంగాధర్, ఎంపీడీవో మణి మంజరి,ఏపీఎం హేమలత, గ్రామ సర్పంచ్ పూజారి హైమవతి, ఎంపీటీసీ రజియా సుల్తానా, హాజరు అయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెండార్ జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ ప్రచారం కోసం మండల స్థాయి కార్యాచరణ ప్రణాళిక జెండర్ అంశాల పైన అనగా జండర్ ఆధారిత హింస నిర్వచనం, హింసాత్మక రూపాలు, అందుబాటులో ఉన్న చట్టాలు, ప్రభుత్వ పథకాలు, మానవ అక్రమ రవాణా నుండి ప్రభావితమైన మహిళలు మరియు పిల్లలకు గుర్తింపు, హింసకు వ్యతిరేకంగా పోరాటానికి స్వయం సహాయక సంఘాలు సమాఖ్యల పాత్రలు మరియు బాధ్యతలు మరియు వివిధ శాఖలతో సమన్వయం పై అంశాలపై చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని 25 నవంబర్ నుండి 23 డిసెంబర్ వరకు చేయాలని ప్రభుత్వం ఆదేశించినందున కార్యచరణ రూపొందించి ముందుకు తీసుకొని వెళ్ళాలని తెలిపారు.గ్రామాలలో జెండర్ ర్యాలీలు, అంతర్గత ఫిర్యాదుల కమిటీనిబలోపేతం చేయడం స్వయం సహాయక సంఘాల చేత జెండర్ ప్రచారం చేయడం వంటివి చేయాలని తెలిపారు,బాల్యవివాహాల నిర్మూలన, స్కూలు డ్రాప్ ఔట్స్ నిర్మూలన, కేవలం బాలికల హాస్టల్స్ అందుబాటు ఉన్నాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ భాగ్య లక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు, సీసీల రమేష్,మౌలాలి, శ్రీనివాసులు,జయన్న,వివోఏలు, గ్రామ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# 25 వ సారి రక్తదానం చేసిన బయ్యారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు

## బ్లడ్ డొనేషన్‌లో సెంచరీ చేస్తా- సంకపల్లి సుమన్ రెడ్డి

**మహబూబాబాద్ నవంబర్ 25సూర్య న్యూస్:** ఆపదలో ఉన్న సమయంలో మనిషికి రక్తాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. ముఖ్యంగా చాలా చోట్ల కొందరు వ్యక్తులు రక్తదానం చేయడానికి ఆలోచిస్తూ ఉంటారు. ప్రమాదవశాత్తు ఏదన్నా జరిగి, ఆరోగ్య సమస్యలు వస్తే సదరు వ్యక్తులకి, రోగుల నుంచి రక్తం పోతే కచ్చితంగా బ్లడ్ డొనేట్ చేయాలి.కానీ కొందరు రక్తం ఇస్తే ఏమైపోతున్నామో అనే భయాందోళనలతో ఉంటారు. కానీ అలాంటి భయాందోళన ఏవీవు లేకుండా సుమన్ రెడ్డి తన 40 ఏళ్ల జీవితంలో.. ఏకంగా 25 సార్లు రక్తదానం చేశారు. ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో చాలాసార్లు రక్తదానం చేశారు. రక్తదానం వల్ల ఒక మనిషికి నిండు ప్రాణాలను నిలబెడుతుంది.ఒక సాటి మనిషి ప్రాణం కాపాడమని అవతలి వ్యక్తికి కూడా ఉంటుంది. ఇలా రక్తం దానం చేయడంలో సుమన్ రెడ్డి ముందుంటారు. తనకు రక్తదానం విలువ తెలుసని.. ఆపదలో ఉన్న వ్యక్తులకు కచ్చితంగా బ్లడ్




డొనేట్ చేస్తానని ఆయన అంటున్నారు. తన నెంబరు తీసుకుని ఎవరైనా తనను సంప్రదిస్తే రక్తదానం చేస్తానని, అత్యవసర సమయంలో ఇచ్చిన ప్రతి రక్తపుబొట్టు ఒక నిండు ప్రాణాన్ని బ్రతికిస్తుందని వేమిశెట్టి నరేష్ నాలో స్ఫూర్తి నింపారాని అప్పటి నుండి ఆపదలో ఉన్న వ్యక్తులకు రక్తదానం చేస్తున్నానని తెలిపారు.. ఈరోజుల్లో అవసరానికి రక్తం దొరకక ఎందరో మృత్యువాత పడుతున్నారని అంటున్నారు. అలాంటివారిని ఆదుకోవాలంటే మంచి మనసున్నవారంతా రక్తం దానం చేయడానికి ముందుకి రావాలని కోరారు. రక్తదానాన్ని ప్రోత్సహించడానికి అన్ని వర్గాల ప్రజలు ముందుకి రావాలన్నారు.ఆ క్రమంలో ఖమ్మం జిల్లాలో గుగులోత్ ఉమా అనే ప్రెగ్నెన్సీ పెషేంట్ కు ఓ నెగెటివ్ బ్లడ్ తక్కువయితే ఇవ్వడం జరిగిందని తెలిపారు..ఇదే విధంగా మరో 75 సార్లు రక్తదానం చేసి సెంచరీ కొడతానని, రక్తం కావాల్సిన వారు తనను సంప్రదించవచ్చని సుమన్ రెడ్డి తెలిపారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### అధిక లోడు,హై స్పీడ్ తో ఆటోలు వెళితే
# కఠిన చర్యలు

**ఆటో డ్రైవర్ల సమావేశంలో సిఐ కరుణాకర్**

**బుక్కరాయసముద్రం, నవంబర్ 25 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని నార్పల క్రాస్ వద్ద స్థానిక సి.ఐ కరుణాకర్ ఆటో డ్రైవర్లతో సోమవారం సాయంత్రం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో దాదాపు 85 మంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు అదేవిధంగా డ్రైవర్లను ఉద్దేశిస్తూ అధిక లోడు హై స్పీడ్ తో వెళితే డ్రైవర్లకు కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. గత కొన్ని రోజుల కిందట గార్లదిన్నె వద్ద జరిగిన రోడ్డు ప్రమాదాన్ని తెలుపుతూ ఆటో డ్రైవర్లకు లైసెన్స్ తో పాటు వాహన ధృవపత్రాలు తప్పనిసరి అందుబాటులో ఉండాలని మద్యం సేవించి సెల్ ఫోన్ లో మాట్లాడుతూ ఆటో నడప రాదని రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలు నివారించాలని తెలిపారు. లైసెన్స్ లేనివారి వివరాలు సేకరించి వారందరికీ, లైసెన్స్ వచ్చే విధంగా ఆర్టీవో కార్యాలయానికి నివేదిక పంపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆదినారాయణ, జమిందార్ శివానంద,కానిస్టేబుల్ శ్రీనివాసులు, రవి, వీరనారప్ప, ఆటో యూనియన్ సభ్యులు మారుతి ప్రసాద్, నాగేంద్ర, రాఘవరెడ్డి,చల్లా కొండ, చెరుకూరి బ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.



### వాడపల్లి ఏడువారాల...
# వెంకన్న ఆలయంలో వేలంపాట

**ఆత్రేయపురం నవంబర్25 సూర్య న్యూస్:** ఏడువారాల వెంకన్న ఆలయంలో సోమవారం వేలం పాటలు నిర్వహించారు. ఆది డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ వివరాలు వెల్లడించారు. పటికి బెల్లం ప్రోగు చేసుకొని హక్కు, ఎపుగంటి హరి కృష్ణ .12,35,000 రూపాయలు హెచు పాట పాడుతున్నారు. కొబ్బరి చెక్కలు పోగు చేసుకునే హక్కు పొల్నాటి సూరన్న టెండర్ ద్వారా 60,77,889 రూపాయలకు దక్కించుకున్నారు. గుమ్మాటాలు (మండపాలు) పైడకొండల వేంకటేశ్వర రావు .2,04,116 పాడుకున్నారు. ఇటుకలు ప్రోగు చేసుకునే హక్కు అడపా వరప్రసాద్ .11,01,000 , దక్కించు కోగా, ఇటుకులు అమ్ముకోను హక్కు వై. పెద్దకాపు .24,65,999 రూపాయలు దక్కించుకున్నారు. తిరు తిలుక ధారణ చేసుకోను హక్కు సిహెచ్. నాగేంద్ర .15,66,666 దక్కించుకున్నారు. ఈ వేలం పాట కార్యక్రమంలో మండల టిడిపి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు గబ్బర్ సింగ్, వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ కరటూరి నరసింహారావు, వివిధ దేవాలయాల ఈవో కృష్ణ చైతన్య, సూపర్డెంట్ శ్రీనివాస్. రాంబాబు. వేలంపాటి దారులు, గ్రామస్తులు పెద్దలు పాల్గొన్నారు.





### మహిళలను హింసించే వారి పట్ల....
# ప్రతిఘటించండి : ఎస్ఐ కృష్ణమూర్తి

**తుగ్గలి నవంబర్ 25 సూర్య న్యూస్** మహిళలను హింసించే వారి పట్ల ప్రతిగటించేల ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని తుగ్గలి ఎస్ఐ కృష్ణ మూర్తి,తహసీల్దార్ రమాదేవి,ఎంపీడీవో విశ్వ మొహన్ అన్నారు. సోమవారం జండర్ ఆధారిత హింస నూతన చైతన్యం మార్పు కోసం ముందడుగు అనే కార్యక్రమం పై జెండర్ ప్రతిజ్ఞ అందరితో చేయించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఆడపిల్లల విద్యపై శ్రద్ధ వహించి పై చదువులు చదివేటట్లు అవకాశాలు కల్పించాలని,గృహహింసకు సంబంధించి సమస్యలు ఉన్నట్లయితే పోలీస్ శాఖకు,మా దృష్టికి తీసుకు రాగలరని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ ఎర్ర నాగప్ప,వైద్య అధికారి ప్రవీణ్ కుమార్,మండల వ్యవసాయ అధికారి పవన్,ఏంఈఓ రామా వెంకటేశ్వర్లు, ఈఓఆర్డి శ్రీహరి, ఏపిఎం రాధాకృష్ణ, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.






### పదవ తరగతిలో విద్యార్థులు
# ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలి

**- ఎంఈవో చిరంజీవి రెడ్డి**

**కర్నూలు బ్యూరో నవంబర్ 25 సూర్య న్యూస్:** రాబోయే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు తమ ఉత్తీర్ణతా శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, ఉపాధ్యాయుల చొరవతో చదువులో మంచిగా రాణించాలని కర్నూలు జిల్లా ఆలూరు మండల ఎంఈఓ చిరంజీవి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన బాలికల మోడల్ స్కూల్ హాస్టల్ను సందర్శించారు. ఈ నేపథ్యంలో ఆయన అక్కడ రికార్డులు తనిఖీ చేసి హాస్టల్ నందు భోజన సదుపాయం ఎలా ఉందో స్వంతంగా భోజనం చేసి భోజనం నాణ్యతను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత ఆయన మాట్లాడుతూ పాస్టర్లు విద్యార్థినిలకు ప్రభుత్వం పూర్తిస్థాయికి వసతులు కల్పిస్తుందని వాటిని విద్యార్థినిలు సద్వినియోగం చేసుకొని చదువులో శ్రద్ధగా చదువుకుంటూ మంచి మార్కులతో ఉత్తీర్ణతను సాధించాలని విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### పేషంట్ మంచిగా కోలుకుని తిరిగి వెళ్ళాలనే ప్రతీ వైద్యులు కోరుకుంటారని
# లిటిల్ స్టార్ అండ్ షి ఆసుపత్రి వైద్యులు

**వైద్యాన్ని రాజకీయం చేయొద్దు..!... ఆయుష్షు పోసేందుకే ఆసుపత్రులు..!...క్రిటికల్ పోజిషన్ లో రిసివ్ చేసుకున్నాం**

**పారదర్శకంగా వైద్యం అందించాము.. మూడు నెలల ఆయుష్షు పోశాం**

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 25 సూర్య న్యూస్:** తమ వద్దకు వచ్చే పేషంట్ మంచిగా కోలుకుని తిరిగి వెళ్ళాలనే ప్రతీ వైద్యులు కోరుకుంటారని లిటిల్ స్టార్ అండ్ షి ఆసుపత్రి వైద్యులు పేర్కొన్నారు. ఐవిఎఫ్ ద్వారా గర్భం దాల్చి తమ ఆసుపత్రికి ప్రసవం నిమిత్తం వచ్చిన పేషెంట్ కు ఆగష్టు 26న 2024న ప్రసవమైందని, పురిటి బిడ్డ కేసును ఛాలెంజ్ గా తీసుకుని సుమారు రెండు నెలలు కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చామని, ప్రసవ సమయం నుండి కూడా ఇంక్యూబెటర్ బాక్స్‌లో ఉంచి వైద్యసేవలు అందించామని అయినప్పటికీ రెండు నెలల తర్వాత మృతి చెందడం మా హాస్పటల్ యాజమాన్యం, వైద్యులు, స్టాఫ్ కు ఎంతో ఆవేదన మిగిల్చిందని లిటిల్ స్టార్ అండ్ షి ఆసుపత్రి వైద్యులు పేర్కొన్నారు.








**పేషెంట్ పూర్వపు ఆరోగ్య స్థితి:-**
దానవాయిపేట లోగల ఒక ప్రముఖ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఐవిఎఫ్ ద్వారా గతంలో మూడు మార్లు గర్భం దాల్చినప్పటికి మూడు మార్లు అబార్షన్ జరగ్గా నాల్గవసారి కూడా ఐవిఎఫ్ చేయించుకున్న క్రమంలో ఇది ప్రెగ్నెన్సీ నిలబడిందన్నారు. దాదాపు 5 నెలలపాటు ఆరోగ్యం అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ 6,7 నెలల్లో బిపి అప్ అండ్ డౌన్ అవ్వడం జరిగేదని సంబంధిత రిపోర్ట్ ల ద్వారా తెలిసిందని తెలిపారు. 7నెలలు నిండేసరికి ఆరోగ్యం మరింత క్షీంచగా బీపీతోపాటు పీట్స్ వచ్చేందుకు అవకాశాలు ఉండడంతో సంభందిత వైద్యులు (లిటిల్ స్టార్ అండ్ షి ) మా హాస్పటల్ కి రిపర్ చేయడం జరిగిందని పేర్కొన్నారు.

**గూగుల్ రేటింగ్ బెస్ట్ :-** తమ ఆసుపత్రికి వచ్చిన పేషెంట్ యొక్క బందువులకు(భర్త) కు పేషెంట్ యొక్క పొజిషన్ తల్లి, బిడ్డ లు క్రిటికల్ గా ఉన్నట్లు తెలిపినట్లు చెప్పారు. ఆ సమయంలో వారికి ఇష్టమైతేనే ఉండండి లేకపోతే వేరే హాస్పటల్ కు వెళ్ళిపోవచ్చని తెలిపినట్లు తెలిపారు. అయితే అప్పటికే తమ ఆసుపత్రి కి ఉన్న గూగుల్ రేటింగ్ చూశామని ఇక్కడే అడ్మిట్ చేస్తామని పేషెంట్ యొక్క బంధువులు అన్నట్లు వైద్యులు తెలిపారు.

**కేవలం 700 గ్రాములే:-** పేషెంట్ కు సీజేరియన్ పద్ధతిలో బిడ్డను తీసినప్పటికి కేవలం 700గ్రాములు మాత్రమే బరువు ఉండడంతో బిడ్డను ఇంక్యూబేషన్ లో ఉంచడం జరిగిందని, దాదాపు రెండు వారాలపాటు తల్లికి సిరియస్ గా ఉందని అనంతరం ఆమె కొల్కొన్నట్లు పేర్కొన్నారు. ఆసమయంలో తమ ఆసుపత్రికి పెషెంట్ తరుపున ఉన్నవారే గూగుల్ రేటింగ్ బెస్ట్ గా ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.



**ఆసుపత్రికి చెల్లించింది రూ.13 లక్షలే :-** పేషెంట్ జాయిన్ అయినప్పటి నుండి దాదాపు 3నెలల సమయంలో కేవలం రూ.13 లక్షలు చెల్లించారని, దానిలో గుడ్ క్లేప్ ఫండ్ రైజింగ్ సంస్థ ద్వారా డబ్బులు సమకూర్చగా అందులో మా హాస్పటల్ ద్వారానే రూ.80వేలు డొనేట్ చెయ్యడం జరిగిందాని, హాస్పటల్ సిబ్బందికి పేషెంట్ తరుపున బందువులు ధన్యవాదాలు తెలిపినట్లు సంబంధిత వెబ్ సైట్ లో వీక్షించవచ్చు.

**ఐవిఎఫ్‌లో సహజం:-** ఐవిఎఫ్ ద్వారా గర్భం దాల్చిన వారు బిడ్డ విషయంలొ పలు జాగ్రత్తలు తీసుకోవాలని, తల్లి ఎంత ఆరోగ్యంగా ఉంటే బిడ్డ అంత క్షేమంగా ఉంటుందని పేర్కొన్నారు. నెలలు నిండిన తర్వాత తల్లికి ఏటువంటి అనారోగ్యానికి గురైనా దాని ప్రభావం పురిటి బిడ్డపై పడుతుందన్నారు. ఐవిఎఫ్ లో తల్లిపిల్లల్లో ఎవరొకరికి ఎమర్జెన్సీ పరిస్థితి రావడం సహజమని వైద్య నిపుణులు తెలిపారు. పారదర్శకంగా వైద్యం అందించాముకాబట్టే మూడు నెలల ఆయుష్షు పోశాంమని అన్నారు.

**అవాస్తవాలు ప్రచురిస్తున్నారు:-** సోషల్ మీడియా, కొన్ని పత్రికలు నిజానిజాలు తెలుసుకోకుండా ప్రచురణలు చేస్తున్నారని, ఆసుపత్రిలో జరిగేవాటిలో ఒకరివైపు మాత్రమే ఉండి వార్తలు రాయడం కరెక్ట్ కాదని, ఇరుపక్షాలు నిజనిర్ధారణ చేసుకుని వార్తలు రాయాలని పలువురు వైద్యుల కోరారు. వైద్యుల ధన దాహం, పసివాడి ప్రాణంతో వ్యాపారం, వైద్యులు నిర్లక్ష్యంతో బిడ్డ మృతి, మెడికల్ మాఫియా, మానవత్వం మరిచిన వైద్యులు అంటూ పలువురు వార్తలు ప్రచురిస్తున్నారని వైద్యులపై దుష్ప్రచారం చేయడం సబబు కాదన్నారు. ధనదాహం ఉంటే కేవలం మా హాస్పటల్ నుండి రూ. 80 వేలు ఎందుకు డొనేట్ చేస్తామని పేర్కొన్నారు. పత్రికలు సమాజానికి అవగాహన కలిగేలా వార్తలు ప్రచురించాలేగాని అవాస్తవాలు ప్రచారం చేయకూడదని హెచ్చరించారు.

**వైద్యాన్ని రాజకీయం చేయొద్దు:-** ఆసుపత్రిలో జరిగే సంఘటనలను బూచిగా చూపిస్తూ పలువురు రాజకీయ నాయకులు, కుల సంఘాలు సెటిల్మెంట్లు చేయడానికి ముందుకు వస్తున్నారని ఇది కరెక్ట్ పద్ధతి కాదని, నిజ నిర్ధారణ చేసుకుని వ్యవహరించాలన్నారు. తమ వద్దకు వచ్చే రోగి ఎటువంటి స్థితిలో ఉన్నప్పటికీ తన బ్రతుకుపై ఆశ కల్పించి అహర్నిశలు కష్టించి వైద్యం అందిస్తామన్నారు.

**శిశు మరణాలు సహజం:-** ఎంతో నిష్ణాతులైన వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్నారని అక్కడ కూడా శిశు మరణాలు సహజమేనని, ఎందరికో వైద్యం అందిస్తున్నప్పటికీ అక్కడక్కడ ఏదైనా ఒకటి వైఫల్యం చెందితే దానిని బూచిగా చూపించరాదని విజ్ఞప్తి చేశారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల టౌన్ నవంబర్ 25 సూర్య న్యూస్** నంద్యాల స్థానిక ప్రథమనంది దేవస్థాన ఆవరణం నందు కార్తీక మాసం సందర్భంగా ఈర్ల రమణ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ కార్తీక మాసం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం అని ఎంతో మంది భక్తాతలు ఈ కార్యక్రమం నందు పాల్గొని విజయవంతం చేసినందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఈర్ల రమణ ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండా శ్రీనివాస్ యాదవ్, ఒకటో వార్డు కౌన్సిలర్ నాగార్జున , బి.శివరామ్ ,ఈర్ల రామకృష్ణ , ఎం.రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# పేకాటరాయుళ్లు అరెస్ట్

**9 మంది వ్యక్తులను అరెస్ట్ చేసిన పోలీసులు**



**రాయదుర్గం నవంబర్ 25 సూర్య న్యూస్ :** పేకాట ఆడుతున్న 9 మంది వ్యక్తులను అరెస్టు చేసిన పోలీసులు. సోమవారం డి. హీరేహాల్ మండలంలోని మలపనగుడి గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న వారిని అరెస్ట్ చేసినట్లు. ఎస్ఐ గురుప్రసాద్, తెలిపారు, వారి వద్ద నుండి12, 900. రూపాయలు నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు, మార్స్, కరిబస్టప్ప, నాగేష్, తిప్పేస్వామి, హనుమంతు, లింగప్ప, ఉమేష్, వన్నూరు స్వామి, మలపనగుడి గ్రామస్తులు కాగా, పెద్దాపురం గ్రామానికి చెందిన తిప్పేస్వామి, ల కేసు నమోదు చేశారు, వారిని పట్టుకోవడంలో సిబ్బంది నాగేష్, నాగరాజు, మోహన్, మల్లికార్జున, పాల్గొన్నారు. ఎస్సై గురుప్రసాద్, మాట్లాడుతూ, పేకాట, క్రికెట్ బెట్టింగ్, అక్రమ మద్యం వంటి కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### జిల్లా పోలీసు అధికారులకు అరెస్టు దర్యాప్తులో తలెత్తుతున్న సమస్యలను అధిగమించేందుకు
# ఇద్దరు అడిషనల్ పీ.పీలు

**ఆరుగురు ఏ.పీ.పీ లతో సమావేశం ఏర్పాటు చేసిన తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహా**

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 25సూర్య న్యూస్:** జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు అధికారులకు అరెస్టు మరియు దర్యాప్తులో వారు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించేందుకు ఇద్దరు అడిషనల్ పీ.పీ లు మరియు ఆరుగురు ఏ.పీ.పీ లతో జిల్లా పోలీస్ కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాల్ నందు సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సమావేశంలో జిల్లా పోలీసు అధికారులు అందరూ హాజరై అరెస్టులు, దర్యాప్తు, ఛార్జ్ షీట్ల దాఖలు, ట్రయల్స్ మొదలైన వాటికి సంబంధించి వారు తరచుగా ఎదుర్కొంటున్న సమస్యలను గురించి ఉన్న సందేహాలను అడిగి, వాటికి తగిన పరిష్కారాలను తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటుగా అడిషనల్ పి.పి శ్రీ రాధాకృష్ణ రాజు గారు, శ్రీ లక్ష్మ నాయక్ గారు, అడిషనల్ ఎస్పీ(లా అండ్ ఆర్డర్) శ్రీ అల్లూరు వెంకట సుబ్బరాజు గారు, అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) శ్రీ ఎన్.బి.ఎం మురళీకృష్ణ గారు, ఆరుగురు ఏ.పీ.పీ లు, జోనల్ డీఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.






# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే కెయి శ్యామ్ కుమార్

**అభివృద్ధి పనులను ప్రారంభించిన మాజీ సర్పంచ్...పక్కిరప్ప**

**తుగ్గలి నవంబర్ 25 సూర్య న్యూస్** మండలం లోని కడమకుంట్ల గ్రామంలో పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెయి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామంలోని మాజీ సర్పంచ్ పక్కిరప్ప ఎన్ ఆర్ జే సి నిధులతో గ్రామంలోని సీసీ రోడ్లను సోమవారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పక్కిరప్ప మాట్లాడుతూ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో పత్తికొండ ఎమ్మెల్యే కెయి శ్యామ్ కుమార్ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నారని గ్రామాభివృద్ధి లక్ష్యంతో గ్రామాల్లోని అభివృద్ధి కార్యక్రమాలకు పరుగులు పెట్టిస్తున్నారు. గ్రామంలో అభివృద్ధి పనులైన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను తొమ్మిది లక్షల వ్యయంతో నిర్మిస్తున్నందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని,ఇంకా గ్రామం లో మరిన్ని పనులు ఎమ్మెల్యే కెయి శ్యామ్ కుమార్ చొరవ తీసుకుని త్వరలో నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వడ్డే శ్రీనివాసులు,సుధాకర్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.





సూర్య




## చివరి కార్తీక సోమవారం

# అధిక సంఖ్యలో వచ్చిన శివ భక్తులు

**ఘనంగా ర్యాలీ గ్రామంలో లక్ష దీపోత్సవం**

**ఆత్రేయపురం నవంబర్25 సూర్య న్యూస్:** మండలంలో శివాలయాలు శివనామస్మరణతో శివ శివ అంటూ దద్దరిల్లాయి. ముఖ్యంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన ర్యాలీ శివకేశవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ర్యాలీ గ్రామంలో స్వయంభుగా వెలసిన ఉమా కమాండలేశ్వర స్వామి ఆలయానికి తెల్లవారి మూడు గంటల నుండి భక్తులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి శివుని దర్శించుకున్నారు. ముందుగా ఆలయం చుట్టూ 108 ప్రదక్షిణాలు చేశారు. అనంతరం 360 ఒత్తులతో దీపారాధన వెలిగించి ఆ మహా దేవదేవుని దర్శించుకున్నారు. ఈ ర్యాలీ గ్రామంలో స్వయంభుగా వెలసిన శివకేశవ విగ్రహాలు ప్రపంచంలో ఎక్కడా లేని విగ్రహాలుగా పేరు కాంచినవి. ఈ ఆలయాలను దర్శించుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయి అన్న భక్తులు నమ్మకం. జగన్మోహిని అవతారం దాల్చి విష్ణుమూర్తి వెళుతుంటే మోహిని అవతారంలో ఉన్న విష్ణుమూర్తి వెంట శివుడు వెంటపడి శిలగా ఇద్దరు విగ్రహాలుగా మారిపోయారు. శివుని శివలింగంపై ఎంత అభిషేకం చేసిన అభిషేకం ఎక్కడా ఎటు పోకుండా అక్కడే ఇంకుపోవడం ఒక అద్భుతాన్ని కనబడుతుంది. అలాగే జగన్మోహిని అవతారం ఉన్న విగ్రహం కాల మధ్య నుండి ఎప్పుడు నిత్యం నీరు ప్రవహిస్తూ ఉంటుంది. ఇలాంటి పుణ్యక్షేత్రాలను దర్శించడం కోరిన కోర్కెలు నెరవేరడం భక్తులు చెబుతూ ఉంటారు. ప్రతి సంవత్సరం లక్ష దీపోత్సవం గ్రామస్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే కార్తిక మాసం సందర్భంగా నేడు మంగళవారం లక్ష దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ దీపోత్సవం లో ప్రతి ఒక్కరు సుధీర ప్రాంతాల నుండి వచ్చి పాల్గొని దీపాలు వెలిగిస్తారు. ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి ఈ రెండు ఆలయాలకు వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహిస్తారు.







## జనావాసాల మధ్య ఉన్న పిండి మిషన్ను

# వెంటనే తొలగించండి

**హొళగుంద నవంబర్ 25 సూర్య న్యూస్:** మండలంలోని ఎల్లార్తి గ్రామంలో జనావాసాల మధ్య ఏర్పాటుచేసిన పిండి మిషన్ను వెంటనే తొలగించాలని బాధితురాలు చింతకాయల మాలమ్మ సోమవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి షఫీకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామానికి చెందిన సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి తమ ఇంటికి ఆనుకొని పిండి మిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని దీంతో జనావాసాల మధ్య పిండి మిషన్ ఉండటంతో, పిండి మిషన్ నడుస్తున్నప్పుడు వచ్చే దుమ్ము దూళికి స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, స్థానికుల ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని జనావాసాల మధ్య ఉన్న పిండి మిషన్ను వెంటనే తొలగించి బాధితులకు న్యాయం చేయాలని ఆమె పంచాయితీ సెక్రటరీ షఫీను కోరారు. దీనికి స్పందించిన పంచాయతీ సెక్రటరీ షఫీ విచారణ చేపట్టి న్యాయం చేస్తానని బాధితురాలికి హామీ ఇచ్చారు.



## విద్యుత్ సబ్ స్టేషన్‌కు...

# భూమిపూజ చేసిన మంత్రి సవితమ్మ

**పెనుకొండ :** శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం ఫైడేటి నందు 33/11%ఖఎ% విద్యుత్ ఉపకేంద్రం కు భూమిపూజ చేసిన లిరాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు శ్రీమతి సవితమ్మ గారులి .ఈ సబ్ స్టేషన్ ద్వారా సుమారు 11 గ్రామాలలో గల 2,596 గృహ మరియు వాణిజ్య మరియు 870 వ్యయసాయ విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన మరియు అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా చేయడానికి వీలు అవుతుందని ఈ నూతన 33/11%ఖఎ% విద్యుత్ ఉపకేంద్రం 5 %వీఖా% సామర్థ్యం తో సుమారు 3.5 కోట్ల రూపాయల ఖర్చుతో 100 రోజుల లోపల పని పూర్తి అవడానికి ప్రణాళిక సిద్ధం చేశాం అంతేకాకుండా, పైడేటి పరిసర ప్రాంతాలలో గల సుమారు 11 గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడం వీలు అవుతుందని తెలియచేసిన మంత్రి సవితమ్మ గారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప గారు RDO ఆనందరావు గారు , S E సురేంద్ర గారు DSP వెంకటేశ్వర్లు మరియు %ణజు% భూపతి విద్యుత్ శాఖ మండల అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## బీసీ కులగనచేపట్టి రిజర్వేషన్లను...

# అమలు చేయండి

**పుట్టపర్తి :** బీసీల కులగనన చేపట్టి బీసీ కులాలకు ఉన్నటువంటి 33 రిజర్వేషన్లు అమలు చేయాలని బిసి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం బీసీ నాయకులు ర్యాలీగా కలెక్టరేట్ వద్దకు చేరుకొని అక్కడ త మకు న్యాయం చేయా లని, బీసీల కులగనన ప్రభుత్వం వెంటనే చేపట్టాలని నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నామాల శంకర్, గౌరవాధ్యక్షుడు సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ కులగనన జరిగితే బీసీలకు రావాల్సిన హక్కులు 33% రిజర్వేషన్లు అమలతో పాటు రాజకీయ భరోసా కలుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీలకు రక్షణ చట్టం చేస్తామని హామీ ఇచ్చారని, అదేవిధంగా కులగణణ చేపట్టి బీసీలకు రావాల్సిన హక్కులు, రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. అనంతరం కలెక్టరు టీఎస్ చేతన్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి వెంకటేశు, రవి, తిరుపాలు, జంగం కొండయ్య, నాగేంద్ర, మల్లప్ప, సదాశివ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చిన ఫిర్యాదులను విచారణ జరిపి

# చట్టపరంగా న్యాయం చేస్తాం

**: జిల్లాఎస్పీ జి.బిందు మాధవ్**

**కర్నూలు బ్యూరో నవంబర్ 25 సూర్య న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 107 ఫిర్యాదులు వచ్చాయని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో సోమవారం కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జి. బిందు మాధవ్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని...** 1)ఎమ్మిగనూరు నుండి మంత్రాలయం కు వెళ్ళే రోడ్డు లో మూడున్నర ఎకరాల పొలం కు రూ. 20 లక్షలు కట్టాము. డబ్బులు తీసుకున్న ఆంజనేయులు మరియు కొందరు వ్యక్తులు కలిసి మోసం చేశారు.పొలం పాసు పుస్తకాలు ఇవ్వకుండా, పొలం రిజిస్ట్రేషన్ చేయకుండా, వేరే వారికి అమ్మి వేసి మోసం చేశారు. నా ఆరోగ్య పరిస్థితి సరిగా లేదని న్యాయం చేయాలని కర్నూలు , చిత్తారి వీధికి చెందిన విజయకుమార్ ఫిర్యాదు చేశారు. 2)నా భర్త ఇమ్మానుయ్యేల్ బొంబాయిలో పని చేస్తున్నాడు. ఆస్తి కోసం ఆశ పడి నన్ను పెళ్ళి చేసుకున్నాడు. 2 నెలలు మాత్రమే నాతో కాపురం చేశాడు. నా భర్త పేరు మీద ఆస్తి వచ్చింది. తర్వాత నన్ను బొంబాయి నుండి పంపించి మోసం చేశాడని న్యాయం చేయాలని ఆదోని, మండి మెట్ట కు చెందిన రూప ఫిర్యాదు చేశారు. 3)నాకు ముగ్గురు కూమారులున్నారు. నన్ను సరిగ్గా



పట్టించుకోవడం లేదు. బాగా చూసుకుంటామని నా దగ్గర ఉన్న డబ్బులు తీసుకున్నారు. దర్గా కు వెళదామని తీసుకెళ్ళి గుట్టపాడు గ్రామంలో బంధువుల ఇంటి దగ్గర వదిలి పెట్టి వెళ్ళి పోయారని నాకు న్యాయం చేయాలని ఓర్వకల్లు గ్రామంకు చెందిన బాహార్ బీ ఫిర్యాదు చేశారు. 4)నాకు ముగ్గురు కూమార్తెలు ఉన్నారు. నా ముగ్గురు కుమార్తెలతో పాటు నన్ను కలిపి ఇంటి ఆస్తి లో 4 వాటాలు చేశారు.నా కుమార్తెలు గోపిలక్ష్మీ, భూ లక్ష్మీ, మేన మామ రాముడు కలిసి నాకు ఇంటిలో ఆస్తి వాటా లేదని మోసం చేస్తున్నారని బయటకి వెళ్ళపోవాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని కర్నూలు, సోమిశెట్టి నగర్ కు చెందిన చిన్నమ్మ ఫిర్యాదు చేశారు. 5)నాకు ఇద్దరు కూమారులున్నారు. 8 ఎకరాలలో వ్యవసాయం చేస్తున్నాను. పండించిన పంటను, ఇంట్లో డబ్బులు తీసుకొని వెళుతున్నారు.మద్యం సేవిస్తూ, అల్లరి పనులు చేస్తూ మమ్మల్ని ఇంటిలో ఇబ్బందులకు గురి చేస్తున్నారని న్యాయం చేయాలని ఎమ్మిగనూరు, రాళ్ళదొడ్డి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. 6)కర్నూలు, నన్నూరు పంచాయితిలో ఉన్న స్నేహా గ్రీన్ సిటి లో నేను 2 ప్లాట్లను రూ. 14 లక్షలకు కొనుగోలు చేశాను.



3 నెలల క్రింద నా ప్లాట్ల నెంబర్ లు తీసి వేసి స్నేహా గ్రీన్ సిటి కి చెందిన సిద్దయ్య దున్ని నాదని వేరే వారికి అమ్మి మోసం చేయాలని చూస్తున్నాడని అనంతపురం జిల్లా, గుంతకల్ కు చెందిన శ్రీనివాస రెడ్డి ఫిర్యాదు చేశారు. 7) కర్నూలుకు చెందిన నాగిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి మధ్యవర్తిగా ఉంటూ ఒక పొలాన్ని రూ.58 లక్షల 55 వేల కు ఇప్పిస్తానని చెప్పి, డబల్ రిజిస్ట్రేషన్ చేయించి మోసం చేశాడని, మా డబ్బులు తిరిగి ఇవ్వడం లేదు, పొలం ఇప్పించకుండా తప్పించుకుని తిరుగుతున్నాడని న్యాయం చేయాలని కర్నూలు, వాసు నగర్ కి చెందిన విజయలక్ష్మి ఫిర్యాదు చేశారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, సిఐ ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన

# ఎంఈఓ లావూరి బాలు

**మిర్యాలగూడ టౌన్ నవంబర్ 25 సూర్య న్యూస్** పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను ఎంఈఓ లావూరి బాలు నాయక్ సందర్శించడం జరిగింది.వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించాము. విద్యార్థినులకు ప్రభుత్వం అందించిన షూస్ అందించడం జరిగింది. మధ్యాహ్న భోజన ఏజెన్సీ వారికి వంట వండే విషయంపై పలు సూచనలు ఇస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు ఉంటాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని అందుకు కావాల్సిన క్వాలిటీతో కూడిన సరుకులు వాడాలని సూచించామన్నారు. ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షణ చేయాలని మధ్యాహ్న భోజనానికి ఉపాధ్యాయులకు ప్రత్యేక డ్యూటీలు కేటాయించగలరని తెలియజే శామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమారి,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## పాలసముద్రంలో జోరుగా

# సభ్యత్వ నమోదు

**గోరంట్ల నవంబర్ 25 సూర్య న్యూస్** మండలంలోని పాలసముద్రం గ్రామంలో రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత, హిందూపురం పార్లమెంటు సభ్యులు బికె పార్ధసారథిల ఆదేశాల మేరకు తెలుగు దేశం పార్టీ సభ్య నమోదు కార్యక్రమం జోరుగా కొన సాగుతోంది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాల్మీకి, బోయ సాధికారిత సమితి సభ్యులు బెల్లాల చెరువు చంద్ర, పార్టీ క్లస్టర్ ఇన్చార్జ్ మనోహర్ల అధ్వర్యంలో సోమవారం పాలస ముద్రంతో పాటు వివిధ గ్రామాల్లో సభ్యత్వ నమోదు చేయించారు. ఇంటింటికి వెళ్లి సభ్యత్వ నమోదుతో భీమా వర్తించే విధానం, తద్వారా కుటుంబానికి వచ్చే ఆర్థిక లబ్ది గురించి విశ్లేషించారు. అనంతరం సభ్యత్వ నమోదు విరివిగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో మల్లి, లక్ష్మినారాయణ, శ్రీనివాస్ నాయక్, శంకర్ నాయక్, బాబు నాయక్, రమేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## మట్కాపై ఉక్కుపాదం మోపిన

# ఆదోని డిఎస్పీ సోమన్న

**ఆదోని నవంబర్ 25 సూర్య న్యూస్** జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల ప్రకారంగా ఆదోని డివిజన్ డి.సోమన్న మూడో పట్టణ సీఐ రామలింగయ్య ప్రత్యేక సిబ్బందిగా ఏర్పడి ఆదోని కొందరు నిర్వహిస్తు న్నారన్న సమాచారంతో చేసిన దాడిలో మున్ని ఆలీ హుస్సేన్, క్. ఈరప్ప అరెస్టు చేసి వారి వద్ద నుండి 15 లీటర్ల నాటు సారా మరియు 35 వేల 500 రూపాయలు సీజ్ చేయడం అయినదని పాత్రికే యుల సమావే శంలో డిఎస్పి సోమన్న తెలియజేశారు. ఈ కేసులో భాగంగా మరో ఇద్దరిని ముద్దాయిలను వై శ్రీకాంత్ రెడ్డిని వయస్సు 35 సంవత్సరాలు మరియు షేర్ చేకోలి చాంద్ బాషా వయసు 38 సంవత్సరాలు హవన్నపేట ఆదోని చెందినవారు.



## నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా స్థాయి యువ ఉత్సవ్‌ను

# విజయవంతం చేయండి

**: కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్**

**కదిరి :** భారత ప్రభుత్వం,యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్రం, అనంతపురం జిల్లా మరియు బ్లూమూన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈ నెల 26 మరియు 27 వ తేదీన కదిరి బ్లూమూన్ విద్యాసంస్థలలో జరుగబోతు న్న జిల్లా స్థాయి యువ ఉత్సవ్ పోస్టర్లను కదిరి శాసన సభ్యులు శ్రీ కందికుంట వెంకటప్రసాద్, బ్లూమూన్ విద్యాసంస్థల చైర్మన్, శివశంకర్ నెహ్రూ యువ కేంద్రం ప్రోగ్రాం ఇంచార్జ్ జి శ్రీనివాసులు జాతీయ యువజన అవార్డు గ్రహీత బిసతి భరత్ పాల్గొని పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాసన సభ్యులు మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జరగబోతున్న జిల్లా స్థాయి యువ ఉత్సవ్ మన కదిరిలో నిర్వహించడం శుభపరిణామం కావున జిల్లాలో ఉన్న యువత పెద్ద ఎత్తున పాల్గొనాలి అని పేర్కొన్నారు. అలాగే జిల్లా స్థాయి యువ ఉత్సవ్ లో 26 మరియు 27 వ తేదీన యువతకు సైన్స్ మేళా గ్రూప్ మరియు ఇండివిజువల్, మరియు యంగ్ రైటర్స్ కాంటెస్ట్ , యంగ్ ఆర్టిస్ట్ కాంటెస్ట్ ఫోటోగ్రఫీ కాంటెస్ట్ మరియు వర్క్ షాప్, డిక్లమేషన్ కాంటెస్ట్ , మరియు జిల్లా కల్చరల్ ఫెస్టివల్ కాంపిటీషన్స్ ను నిర్వహించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. ఇందులో గెలుపొందిన యువతకు 27వ తేదీన కదిరి శాసన సభ్యులు శ్రీ కందికుంట వెంకట ప్రసాద్ గారు పాల్గొని కేంద్ర ప్రభుత్వం ద్వారా నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రాలు అందిస్తారు. అలాగే గెలుపొందిన యువతను రాష్ట్రస్థాయి మరియు జాతీయ స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుంది.

# రాక్షస పాలన పోయి,రామ రాజ్య పాలన వచ్చింది

**కుడా డెవలప్మెంట్ చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు**

**కుడా చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవానికి తండోప తండాలుగా తరలివచ్చిన జిల్లా నాయకులు, కార్యకర్తలు**

**కర్నూలు బ్యూరో నవంబర్ 25 సూర్య న్యూస్:-** రామరాజ్య చంద్రన్న పాలనతో రాక్షస పాలనకు అంతం చేకూరిందని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రమైన కర్నూలు ఎంఆర్సి కళ్యాణ మండపం నందు రాష్ట్ర మంత్రులు టీజీ భరత్, ఎస్ఎండి ఫరూక్ మరియు టిడిపి జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్క రెడ్డి,వాల్మీకి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, ఆధ్వర్యంలో కుడా డెవలప్మెంట్ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవంను సోమిశెట్టి వెంకటేశ్వర్లు చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు జిల్లా వ్యాప్తంగా ముఖ్య నాయకులు కార్యకర్తలు మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి, కె ఈ శ్యాం బాబు, జయ నాగేశ్వర్ రెడ్డి,బొగ్గుల దస్తగిరి,విష్ణువర్ధన్ రెడ్డి, కోట్ల సుజాతమ్మ, గౌరుచరితా రెడ్డి, బీటీ నాయుడు, గుడిసె కృష్ణమ్మ, దేవనకొండ మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, వివిధ గ్రామాల నుండి వచ్చిన టిడిపి నాయకులుకార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో కూడా చైర్మన్ గా సోమిశెట్టి వెంకటేశ్వర్లు కార్యకర్తలు



నాయకుల కోలాహలాల మధ్య అట్టహాసంగా ప్రమాణ స్వీకారోత్సవాన్ని చేశారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత జగన్మోహన్ రెడ్డి పాలనలో అవినీతి రాజ్యమేలిందని, దుర్మార్గ పాలన పాలించారని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రానికి జిల్లాకి మంచి రోజుల వచ్చాయని దుర్మార్గ పాలన అవినీతి పాలన అంతం కావటంతో ప్రజలు స్వేచ్ఛగా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుని పోతున్నారన్నారు. అన్ని వర్గాల వారికి సమన్యాయం జరుగుతుందని పార్టీ నాయకులకు కార్యకర్తలు ఎల్లవేళలా కృషి చేస్తానని జిల్లాలో ఉన్నటువంటి ఎమ్మెల్యేలను ఎంపీలను మంత్రులు కలుపుకొని జిల్లా అభివృద్ధి కొరకు గ్రామాల అభివృద్ధి కొరకు కృషి చేస్తానని చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం పురోగతిచెందుతుందని వారన్నారు.కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లకు టిడిపి కర్నూలు పార్లమెంట్ కార్యదర్శి ఆకుల వీరేష్ పూల బొకే ఇచ్చి అభినందనలు తెలిపారు.సోమిశెట్టి వెంకటేశ్వర్లకు జిల్లా వ్యాప్తంగా వచ్చిన నాయకులు కార్యకర్తలు శాలువా పూలమాలతో బొకేలతో సన్మానాలు సత్కారాలు నిర్వహించి కూడా చైర్మన్ కు కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండే కాక నంద్యాల అనంతపురం నుండి కూడా నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.